


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 21 ఆగస్టు 2025 | 16 పేజీలు


# ఉపాధి హామీ అక్రమాలకు.. మంగళం



- అవినీతి అరికట్టే కఠిన నిబంధనలు
- రెండు విడతల ఫొటోలు తప్పనిసరి
- పర్యవేక్షణ వ్యవస్థ కఠినతరం
- అవకతవకలను గుర్తించే కొత్త విధానం
- డేటా భద్రం... ఏడాది పాటు ఫొటో నిల్వ
- గ్రామీణ కార్మికులకు నిజమైన ఉపాధి
- కొత్త మార్గదర్శకాలతో పారదర్శకతకు శ్రీకారం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ, వలసలు తగ్గించడమే లక్ష్యంగా 2006లో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. అప్పటినుంచి ఈ పథకం లక్షలాది గ్రామీణ కుటుంబాలకు తాత్కాలిక ఉపాధి కల్పిస్తూ, వారిని జీవనోపాధికి దారితీస్తోంది. అయితే, పథకం లక్ష్యాలకు విరుద్ధంగా, కొన్ని చోట్ల అవినీతి, అక్రమాలు చోటుచేసుకోవడం ఎప్పటికప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. 2లో

## కుడి కాలువకు నీటి విడుదల

- ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో రెండు టీఎంసీల నీరు
- మానేరు జలాలకుపూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్
- హాజరైన ఎస్పీ మహేష్ బిగితే

సూర్య, గంభీరావుపేట

(వివరాలు 2లో)



## 22 నుండి పనుల జాతర



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

కూలిలకు ఉపాధి కల్పించడంతో పాటు, అభివృద్ధి చర్య లలో భాగంగా రెండవ విడత పనుల జాతర కార్యక్రమను ఈనెల 22 నుండి నిర్వహిం చేందుకు ప్రభుత్వం నిర్ణయిం చింది. దీని కోసం కార్యచరణ రూపొందిం చాలని అధికా రులను ఆదే శించింది. (వివరాలు 2లో)

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా

## సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం

### -టిబిజికెఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ కు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్ ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. (మిగతా 2లో)



# ఉపాధి హామీ అక్రమాలకు... మంగళం

**(మొదటి పేజీ తరువాయి)**

సోషల్ ఆడిట్లలో బయటపడిన విషయాలను పరిశీలిస్తే, కూలీల పేర్లు మస్టర్లలో నమోదు చేయడం, కానీ పనికి రాని వారి పేర్లపై వేతనాలు విత్‌డ్రా చేయడం, హాజరు పుస్తకాలలో తారుమారు చేయడం వంటి అంశాలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు పని ప్రదేశంలో లేకపోయినా హాజరైనట్లుగా చూపడం, ఒకరి ఫొటోను పలుమార్లు వాడటం వంటి అవకతవకలు కూడా బయటపడినాయి. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు, కూలీలకు నిజంగా పనిచేసినందుకు మాత్రమే వేతనం అందేలా చేయడానికి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది.

### రెండు విడతల ఫొటోలు తప్పనిసరి

కొత్త మార్గదర్శకాల ప్రకారం, ఇకపై ఉపాధి కూలీలు పని ప్రదేశానికి నిజంగా హాజరయ్యారో లేదో నిర్ధారించడానికి రోజుకు రెండు సార్లు ఫొటోలు తప్పనిసరి చేశారు. ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి ఫొటోలు తీయాలి. ఫొటోలు లేకపోతే కూలీ వేతనం అంగీకరించబడదు. తీసిన ఫొటోలు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (NMMS) యాప్‌లోనే అప్‌లోడ్ చేయాలి .దీంతో కూలీలు నిజంగా పని ప్రదేశంలో ఉన్నారా? పని చేస్తున్నారా? అన్నది సులభంగా నిర్ధారించవచ్చు. ముఖ్యంగా, పనికి రాకపోయినా హాజరైనట్లు చూపే అవినీతి ఇకపై కుదరదు.

### పర్యవేక్షణ వ్యవస్థ మరింత కఠినతరం

కొత్త విధానంలో పర్యవేక్షణకు పెద్దపీట వేసారు. ప్రతి స్థాయిలో అధికారులు ఫొటోలను పరిశీలించాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి ఫొటోలు పరిశీలించి ఎంపీడీవోకు నివేదిక పంపాలి. ఎంపీడీవో, ఏపీవో గ్రామాల నుంచి వచ్చిన ఫొటోల్లో కనీసం 20% పరిశీలించాలి. జిల్లా కలెక్టర్ రోజూ కనీసం 30 ఫొటోలను స్వయంగా పర్యవేక్షించాలి. డీఆర్డీఏ అధికారులు జిల్లా వ్యాప్తంగా వచ్చిన వాటిలో 10% లేదా 200 ఫొటోలు పరిశీలించాలి. రాష్ట్ర కమిషనర్ స్వయంగా రోజుకు 20 ఫొటోలను చూడాలి. ఈ విధంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన అవినీతి చేసే అవకాశం తగ్గుతుంది.

### అవకతవకలను గుర్తించే విధానం

పని ప్రదేశానికి సంబంధించిన కొత్త ఫొటోలు అప్‌లోడ్ చేశారా లేదా పాతవే వాడుతున్నారా? ఫొటోల్లో కనిపిస్తున్న మహిళలు, పురుషుల సంఖ్య మస్టర్లలో నమోదుతో సరిపోతుందా? వేర్వేరు మస్టర్లలో ఒకే వ్యక్తుల ఫొటోలు వాడుతున్నారా? ఉదయం తీసిన ఫొటోలను సాయంత్రం మళ్లీ వాడుతున్నారా? ఈ అంశాలను నిశితంగా పరిశీలించి, తప్పులు తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి.

### డేటా భద్రతపై దృష్టి

ఫొటోలు అప్‌లోడ్ చేసిన తర్వాత సోషల్ ఆడిట్ పూర్తయ్యే వరకు అంటే ఒక సంవత్సరం పాటు వాటిని భద్రపరచాలి. ఇందుకోసం ప్రతి మండలానికి హార్డ్‌డిస్క్‌లు సరఫరా చేస్తున్నారు. దీని వల్ల ఎప్పుడైనా అవసరం అయితే పాత రికార్డులను తిరిగి పరిశీలించవచ్చు.

### ప్రయోజనాలు, సవాళ్లు

ఈ కొత్త మార్గదర్శకాలు అమలులోకి రావడం వల్ల ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉంటాయి:

1. అవినీతి తగ్గింపు – నకిలీ హాజరులు, మోసపూరిత మస్టర్లకు చెక్ పడుతుంది.
2. పారదర్శకత పెరుగుతుంది – నిజంగా పనిచేసిన కూలీలకే వేతనం అందుతుంది
3. ప్రజల నమ్మకం పెరుగుతుంది –పథకంపై గ్రామీణ ప్రజల్లో విశ్వాసం బలపడుతుంది.

అయితే, అమలులో కొన్ని సవాళ్లు కూడా ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు, గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు, యాప్ సాంకేతిక లోపాలు, కూలీలు ఫొటోలకు నిరాకరించే పరిస్థితులు వంటి సమస్యలు తలెత్తవచ్చు. వీటిని అధిగమించడానికి స్థానిక అధికారులకు తగిన శిక్షణ, సాంకేతిక సౌకర్యాలు అందించడం అవసరం. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఆర్థిక రక్షణ కవచం. కానీ, అవినీతి వల్ల పథకం నిజమైన లబ్ధిదారులకన్నా మధ్యవర్తులకే లాభం చేకూరుతోంది. కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రావడం వల్ల ఈ దుర్వినియోగాలకు చెక్ పడే అవకాశం ఉంది. ఫొటో ఆధారిత పర్యవేక్షణతో కూలీలకు న్యాయం జరిగి, పథకం లక్ష్యాలు సఫలమయ్యే అవకాశముంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులను సాధించడం తోనే ముడిపడి ఉన్నదని, ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవ చూపాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెటుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇన్కమ్ టాక్స్ ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించారు. సింగరేణి సంస్థ 2024- 25 వ సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, అందులో నుంచి 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని, 190/240 మస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్ లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్ లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లలో ఖాళీలను పూరించాలని, రూ.40 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, సింగరేణి సంస్థ పరిరక్షణకు సేవ్ సింగరేణి బచావో కాంగ్రెస్ కు హటావో పేరిట సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

### టీబీజీకేఎస్ గౌరవధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్:-

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రతిపాదించగా నూనె కొమురయ్య, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కాపు కృష్ణ బలపరిచారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షద్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో పాటు కోల్ బెల్ట్ ఏరియాలోని మాజీ ఎమ్మెల్యేలు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, ఆర్జీ-3, ఏపీఏ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్స్ పాశం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రావు, కేశవరావు, ఇసంపెల్లి రమేష్, షరీఫుద్దీన్, ప్రదీప్, తేజ, ఊరేడి రమేష్, అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి పనుల జాతర

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కూలిలకు ఉపాధి కల్పించడంతోపాటు, అభివృద్ధి చర్యలలో భాగంగా రెండవ విడత పనుల జాతర కార్యక్రమంను ఈనెల 22 నుండి నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించింది. గత ఏడాది నిర్వహించిన మొదటి విడత పనుల జాతరలో పశువుల షెడ్లు, వర్మి కంపోస్ట్ యూనిట్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలల్లో మరుగుదొడ్లు, చెక్ డ్యాముల నిర్మాణం, రోడ్లు వంటి పనులు ఎన్నో పనులువిజయవంతం కావడంతో మళ్లీ పనుల జాతర నిర్వహించాలని వినతులు రావడంతో రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం ఈ నెల 22 నుండి రాష్ట్రవ్యాప్తంగా 2199 కోట్ల రూపాయల అంచనా తో పనులు ప్రతిపాదించింది.

### - జిల్లాలో 1940 పనుల ప్రాతిపాదన

పనుల జాతర 2025 కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాకు 18 కోట్ల 43 లక్షల రూపాయల విలువ గల 1940 పనులను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించి మండలాల వారిగా చేపట్టాల్సిన పనులను గుర్తించి ఆయా మండలాలకు అవసరమైన నిధులను కేటాయించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలో 260 పశువుల పాకలు, 26 గొర్రెల షెడ్లు, 65 కోళ్ల ఫారాలు, 13 పాఠశాల మరుగుదొడ్లు, 130 వర్మీ కంపోస్ట్ గుంతలు, 13 చెక్ డ్యాం,1300 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 65 అజోల సాగు, 2 సెగ్రిగేషన్ షెడ్, 2 ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, 2 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 27 అంగన్వాడి భవనాలు, 35 గ్రామపంచాయతీ భవనాలు మొత్తం 1940 పనులను 18 కోట్ల 43 లక్షల 24 వేల రూపాయలతో చేపట్టేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ పనులను ఆయా మండలాల్లో ఈనెల 22 నుండి ప్రారంభించి 2026 నాటికి పూర్తి పూర్తి చేయనున్నట్లు వివరించారు.



# కుడి కాలువకు నీటి విడుదల

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రైతులకు సరిపడా యూరియా సరఫరా**

**- మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను బుధవారం కలెక్టర్ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా



అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



మాజీ ప్రధానమంత్రి, ఐటీ సాంకేతిక విప్లవ యోధుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. డిసిసి కార్యాలయం, రాజీవ్ చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాలకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, నాయకులు పాల్గొని పూలమాలలు సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డి.తాజుద్దీన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, కృపా సాగర్, నిహాల్ అహ్మద్, కంకణాల అనిల్ కుమార్, కుర్ర పోషయ్య, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, జీడీ రమేష్, రజిత రెడ్డి, యనమల మంజుల, షబానా మహమ్మద్, జ్యోతి, ముల్కల కవిత, శిల్ప, మాదాసు శ్రీనివాస్, కట్ల సతీష్, మంద మహేష్, జొన్నల రమేష్, దిండిగాల మధు, సుంకరి గణపతి, మూల జయపాల్, కుంభాల రాజకుమార్, కర్ర రాజశేఖర్, శ్రీనివాసు, అజయ్, గడప శ్రీను, తోట అంజయ్య, ఓరుగంటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




### చేపల పెంపకంలో మత్స్యకారులు

## అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**

చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల, రొయ్యల పచ్చళ్ళ దుకాణనన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల సహకారంతో మర్రిగడ్డ మత్స్యసహ కార సంఘం వారి ఆధ్వర్యంలో చేపల, రొయ్యలతో పచ్చళ్ళు తయారీ చేసి బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇటీవల జాతీయ మత్య పారిశ్రా మిక దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించడం జరిగిందన్నారు.



మన ప్రాంతం నుండి ఎక్కవగా 42 సొసైటీలు శిక్షణ తరగతులకు ఎంపికైనట్టు తెలిపారు. మన ప్రాంతంలో మిడ్ మానేరు, ఎగువ మానేరు, మల్కాపేట రిజర్వాయర్ వీటితోపాటు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు మత్స్య సంపద పెంపొందడానికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చెప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స సంపాదన పెరగడానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గతంలో మిడ్మనేరు పరిధిలో కేజీ కల్చర్ విధానంలో చాపల పెంపకానికి పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగా జిల్లా పరిధిలో పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేసిందని తెలిపారు. దేశంలో మత్స్య సంపద పెరగాలని చేపలు ఆరోగ్యానికి మంచిదనీ, ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి, బోడిగే అనిల్, ఇందూరి మధు, మత్స్య శాఖ అధికారులు, మత్స్య సహకార సంఘము సభ్యురాళ్లు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### వెండి కడియాలు, గొలుసులు

## కడిగిస్తామని మోసం చేసిన వ్యక్తులకు గ్రామస్తుల దేహశుద్ధి

**- యూపీకి చెందిన ఇద్దరిని పోలీసులకు అప్పగింత**

**సూర్య గంభీరావుపేట**

వెండి కడియాలు పట్టగొలుసులు తక్కువ ధరకే కడిగిస్తామని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులకు గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. వివరాల్లోకి వెళితే... గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం బీసీ కాలనీలో ఇద్దరు గుర్తుతెలియని అనుమానాస్పద వ్యక్తులు వెండి పట్టగొలుసులు వెండి కడియాలు కేవలం రూ.50 రూపాయలకే కడిగిస్తామని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ వృద్ధ మహిళకి మాయమాటలు చెప్పి కాళ్ళకి వేసుకున్న వెండి కడియాలను తీయడంతో మహిళలకు అనుమానం రావడంతో చుట్టుపక్కన ఉన్నవారికి



అరుపులు వినిపించడంతో ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. గ్రామస్తులు చుట్టుపక్క వీధుల్లో చూడగా ఇద్దరినీ పట్టుకొని దేహశుద్ధి చేశారు. వారి దగ్గర ఉన్న బ్యాగులో యాసిడ్‌తో పాటు పలు రకాల కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఇద్దరు యూపీకి చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

**- మోసం ఇలా...**

మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం సీతారాం బజార్ కాలనీలో ఇలాగే గుర్తు తెలియని వ్యక్తులు పట్టపగలు ఎవరు లేని సమయంలో కొంతమంది ఇళ్లలో మహిళల వద్ద వెండి పట్ట గొలుసులు కడిగిస్తామని చెప్పి వివిధ రకాల పౌడరు యాసిడ్తో కడిగి ఇస్తే పట్టగొలుసులు 5 తులాల వరకు వెండి తక్కువ వచ్చిందని పలువురు మహిళలు వాపోయారు.

## మున్సిపల్ బోర్ రిపేర్ చేయించండి

**- అధికారులకు ప్రజల మొర**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం 34వ వార్డులోని మున్సిపల్ పవర్ బోర్ మోటార్‌ను రిపేర్ చేయించాలని వార్డ్ ప్రజలు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. అధిక సంఖ్యలో కార్మికులు నివాసం ఉండే 34వ వార్డులో ప్రజలకు నీరంధించే మున్సిపల్ బోర్ మోటార్ 40 రోజుల క్రితం చెడిపోయిందని మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ తెలిపారు. బోర్ మోటార్ను రిపేరు చేయించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారు స్పందించడం లేదని ఆయన వాపోయారు. ప్రజల రోజువారి అవసరాలు తీర్చే బోర్ మోటార్ చెడిపోవడంతో వార్డు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి బోర్ మోటార్‌ను వెంటనే రిపేరు చేయించాలని మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్‌తో పాటు వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## మినీ ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మినీ ఫంక్షన్ హాల్ కు అధ్యక్షులు ఎర్రం నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కుల సంఘ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎర్రం నర్సయ్య మాట్లాడుతూ శ్రీ చైతన్య మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్ కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మున్నూరు కాపు కుల బంధువుల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకునేందుకు శ్రీ చైతన్య మున్నూరు కాపు యువజన సంఘం ముందుకు రావడం జరిగిందన్నారు. అతి త్వరలోనే మినీ ఫంక్షన్ హాల్ నిర్మించి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దీన్ని కుల బాంధవులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఇప్ప నరేష్, చెలుకల శ్రీనివాస్, అంగళ మల్లేశం, ఇప్ప మహేష్, పల్లికొండ వినయ్, ఆకుల నర్సయ్యతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

**- వెంకట్రావుపల్లి వద్ద పోలీస్ చెక్ పోస్ట్**

**సూర్య బోయినపల్లి**



యూరియా పంపిణీ కేంద్రాల వద్ద జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనా లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందాని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూల ఆదేశాల మేరకు బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లె వద్ద జిల్లా సరిహద్దు పోలీస్ చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. యూరియా అక్రమంగా తరలకుండా ప్రతిష్ట చర్యలు చేపడుతున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

## రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలికి పిహెచ్ డి పట్టా

**- అభినంధించిన ప్రిన్సిపాల్ గంగాధర్**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల (మాడల్ స్కూల్)లో జువాలజీ (జీవ శాస్త్రం) ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న "గోవత్రిరాగ మల్లిక" పిహెచ్ డి పట్టా అందుకున్నారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ, ఇస్రో చైర్మన్ వి నారాయణ, ఓయు విసిల చేతుల మీదుగా ఆమె పిహెచ్ డి పట్టాను అందుకున్నారు. ఇంసెక్ట్ పేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ టక్టోనా గ్రాండిస్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎం మాధవి పర్యవేక్షణలో పరిశోధనలు చేసి, ఆమె ఈ పట్టాను పొందారు. ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పట్టా పొందడంతో పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్‌తో పాటుగా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మల్లికను అభినందించారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. మొత్తం ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల మండల కేంద్రంలోని ఇందిరా చౌక్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. మానాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమ్ జలపతి ఆధ్వ ర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి
## - గోదావరిలో వరద ఉధృతిని పర్యవేక్షించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**

గోదావరి నదిలోకి వస్తున్న భారీ వరద దృష్ట్యా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ధర్మపురి గోదావరి తీరాన్ని అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు గోదావరి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గోదావరికి వచ్చే భక్తులు లోపలికి వెళ్లకుండా



చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్లప్పుడూ గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే తనకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మున్నూరు కాపు సంఘ పట్టణ అధ్యక్షులు రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, సుముక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత మార్పిడుల పట్ల హిందూ సమాజం అప్రమత్తంగా ఉండాలి

## - విశ్వహిందూ పరిషత్ అఖిలభారత గో సేవా సహ ప్రముఖ్ కేశవ్ జీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హిందూ సమాజంలోని అనైక్యతను, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మతమార్పిడులకు పాల్పడుతున్న విదేశీ శక్తుల పట్ల హిందూ సమాజం అప్రమత్తంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ అఖిలభారత గో సేవ సహ ప్రముఖ్ ఆకారపు కేశవ్ జీ అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జగిత్యాల గీత గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేశవ్ జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన మన దేశాన్ని వందల సంవత్సరాల పాటు విదేశీయులు పరిపాలించి హిందూ ధర్మాన్ని నిర్మూలించడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత విదేశీయులు మతమార్పిడులకు పాల్పడి మన దేశ అస్తిత్వాన్ని



దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘ్ చాలక్ గురూజీ గోల్వాల్కర్ సూచనతో విశ్వహిందూ పరిషత్ ని స్థాపించడం జరిగిందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం, మతం మార్పులను నిరోధించడం కోసం, హిందూ వానబిందువులైన దేవాలయాలు గోగుల సంరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ఎన్నో ఉద్యమాలను చేపట్టిందన్నారు. చారిత్రాత్మకమైన రామ జన్మ భూమి ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తం చేసి అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిరాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అంట రానితనాన్ని రూపుమాపి హిందూ సమాజాన్ని బలోపేతం చేయడం కోసం దేశవ్యాప్తంగా గిరిజన తండాలు, దళిత బస్తీలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు, భజన మండలిలు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలో హిందూ ధర్మాన్ని నిర్మూలించడం కోసం ఎన్నో శక్తులు పనిచేస్తున్నాయని వారి కుట్రలను హిందూ సమాజం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ బాలికలను లవ్ జిహాద్ పేరుతో మోసం చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పద్మాకర్, పట్టణ అధ్యక్షులు అరుణ్, తుకారాం, సంతోష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ,ఫారెస్ట్, దేవాలయ భూములకు హద్దులు నిర్ణయించి కాపాడాలి

## - ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి
## - అక్కపెల్లి రవీందర్ మాజీ మండల బిజెపి అధ్యక్షులు, ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ, ఫారెస్ట్ భూములు ఆక్రమణలకు గురికాకుండా వాటికి హద్దులు నిర్ణయించి కాపాడాలని జిల్లా కలెక్టర్ గారికి,ఆర్డిఓకి, జిల్లా ఫారెస్ట్ అధికారులకు,అసిస్టెంట్ ఎండోమెంట్ కమిషనర్‌కి వినతి పత్రం సమర్పించినట్లు కొడిమ్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ బుధవారం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. గతంలో 2017లోనే కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ఆక్రమణలు జరుగుతున్నవని నివారణ చర్య నిమిత్తము హద్దులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ ఇంతవరకు వాటి గురించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే నల్లగొండ దేవస్థానం భూములు ఎవరి అధీనంలో ఉన్నాయన్న విషయానికి ధ్రువీకరణ ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా దేవదాయ శాఖ అసిస్టెంట్ ఎండోమెంట్ కమిషనర్‌కు దరఖాస్తు ఇచ్చినప్పటికీ ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. వివిధ గ్రామా




లలోని ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, ఫారెస్ట్ భూములు, చెరువులు మొదలగు వాటికి హద్దులు నిర్ణయించి అందుకు సంబంధించిన సమాచారము ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులపై తహసిల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై వివరాలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చి భూములు తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుచూ వినతి పత్రం సమర్పించినట్లు అక్కపెల్లి రవీందర్ తెలియజేశారు.

### భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అసాదిడి హరీష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్, నాయకులు ఎండి ఇబ్రహీం,సత్యం రెడ్డి, కొక్కు ఉపేందర్, అశోక్,




సత్యనారాయణ, జలంధర్, మహిపాల్ రెడ్డి, బాదినేని లక్ష్మీనారాయణ, స్వామి, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలి

## - జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలకు సంబందించి అన్ని అంశాల్లో ముందంజలో



ఉండాలని, అందుకోసం సెర్ప్ సిబ్బంది జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి వరకు అలాగే జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య ల సభ్యులు కూడా కృషి చేయాలనీ జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశంలో అయన మాట్లాడుతు సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించాలని, సాధారణ సంఘాలు, దివ్యంగ సంఘాలు, వయోజన మహిళా సంఘాలు, కిశోర బాలికల సంఘాలు 100% ఏర్పాటు చేయాలనీ అన్నారు. బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి రుణాలు, నాన్ ఫామ్, ఫామ్ కార్యక్రమాలు, టాస్-ఉల్లాస్ కార్యక్రమాలు, ఓపెన్ స్కూల్ పరీక్ష లు తదితర అంశాలపై మాట్లాడటం జరిగింది. ఇట్టి సమావేశంలో డీపీఎంలు విజయభారతి, రమేష్, ఎస్.ఎన్.ఆర్.యం. రామ్ నారాయణ, జిల్లా ఎపియంలు వి.గంగాధర్, హుస్సేన్, సి.సి. సత్యనారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఆమని, కోశదికారి హరిత,భాగ్య 18మండలాల అధ్యక్షురాళ్లు తదితరులు హాజరైనారు.

### కొండపూర్ పాఠశాలకు జీవశాస్త్రం ఉపాధ్యాయున్ని నియమించాలి

**సూర్య ఎండపల్లి**

మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు నియమించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి బుధవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి రామును కలిసి వినతిపత్రం అందజేశారు, సందర్భంగా వారు



మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిన కొండాపూర్ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయ నియమించకపోవడం వలన ఎంతో మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకముందే ప్రభుత్వ విద్యపై ఆదరణ పెరుగుతున్న ఈ తరుణంలో కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయున్నీ నియమించి పేద విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని నియమించాలని వారు కోరారు.

# డాక్టరేటు పట్టా అందుకున్న రంగపేట వాసి

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటేష్ అనే వ్యక్తి జువాలజీ విభాగంలో చేసిన పరిశోధనల ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవంలో



ముఖ్యఅతిథి డాక్టర్ పి నారాయణ, ప్రొఫెసర్ కుమార్ చేతుల మీద డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రంగపేట గ్రామానికి చెందిన ఎనగందుల భారతి శంకరయ్య కుమారుడు వెంకటేష్ గత ఏడు సంవత్సరాలుగా జువాలజీ విభాగంలోని ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లో వన్యప్రాణుల మీద యూనివర్సిటీ జువాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ పద్మజ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా అందించినట్లు పేర్కొన్నారు.7 సంవత్సరాల్లో చేసిన పరిశోధనలు పలు జాతీయ అంతర్జాతీయ ప్రచురణలో ప్రసారం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ,ఉస్మానియా యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్‌లు పాల్గొన్నట్లు వివరించారు. కాగా వెంకటేష్ గతంలో పేపర్ బాయ్‌గా, సేల్స్ మెన్‌గా, డ్రైవర్‌గా పనిచేసి ఉన్నత విద్యను అభ్యసించినట్లు తెలిపారు. అలాగే జగిత్యాల లోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో జీవశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసే చివరికి జువాలజీ విభాగంలోని ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ పట్టా సాధించినట్లు వెంకటేష్ పేర్కొన్నారు.ఒక సాధారణ రోజు వారి కూలి కుటుంబంలో జన్మించిన వెంకటేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు - ఘనంగా రాజీవ్ జయంతి**

**సూర్య- సుల్తానాబాద్**



దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ అనుసరించిన బాట లో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు కేక్ కట్ చేసారు. రాజీవ్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. గ్రామపంచాయతీ లకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందు న్న కర్తవ్యం అని చెప్పారు. ఇందుకోసం యువ త, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి రాజలింగం, తిరుమల రావు, రఫీక్, ఫయీం, వేగోళం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**సూర్య జూలపల్లి**



ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడు కలను బుధవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,మల్లారపు సంతోష్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,నాయకులు కోరేపు సంపత్,అమరగాని లింగయ్య, ముమ్మాడి రవి, కొట్టే సంజీవ్, చెరుకు కనకయ్య, ఆవుల సంతోష్,ఇరుగురాళ్ల ప్రభాకర్, దుర్గయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ విద్యతో ఉపాధి బాట

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ ఐటిఐలో కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యో గ అవకాశాలు రావడంతో బుధ వారం జిల్లాకు చెందిన విద్యార్థులు ఉపాధి బాట పట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఐటిఐలో టాటా కంపెనీ ప్రవేశపెట్టిన మ్యానుఫ్యాక్చురిం గ్ ఒక సంవత్సరం కోర్సును అత్యుత్తమ ప్రతిభతో పూర్తి చేసిన విద్యార్థుల కు హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్‌లో ఉద్యోగ అవకాశం లభించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల లభించిన విద్యార్థులు ఉపాధి కోసం బుధవా రం హైదరాబాద్ వెళ్లారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నట్లు పెద్దపెల్లి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్ తూముల సుభాష్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్, కుమార్ యాదవ్, తాడూరి శ్రీమాన్, ఫణింద్ర భూపతి, శ్రీనివాస్ గౌడ్, నదీమ్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నేటి నుండి మూడు రోజులపాటు మండలంలో ఆదర్శ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం తెలి పారు. ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామ గుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల లో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇళ్ల నిర్మాణం అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారు లను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని శాంతినగర్ లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆభూములు మావెనంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించా రు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆభూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడు వెళ్ల బోసుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆయన వెంట జి. క్రిష్ణారెడ్డి ఉన్నారు.

## సింగరేణి క్వార్టర్‌లలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వృక్షం

**- జరా అధికారులు ఇటువైపు చూడండి**



సెంటినరీ కాలనీ లోని లైన్ లో కూలిపోవడానికి భారీ వృక్షం సిద్ధంగా ఉంది. మంగళవారం రాత్రి వీచిన గాలికి ఈ వృక్షం సగం విరిగి ఉంది. ప్రమాదకరం గా మారిన వృక్షాన్ని తొల గించడానికి అధికారులు చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు.

**పివీరావు,**
**సూర్య,సెంటినరీ కాలనీ**

## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలో ఈనెల 22న చేపట్టబోయే ఉపాధి హామీ పనుల జాతరపై మంగళవారం అధికారులతో ఎంపీడీవో భాస్కరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.పశువులు పాకలు,గొర్రెల పాకలు,కోళ్ళ ఫారలు, సేంద్రియ ఎరువులు తయారీ, గుంతల ఏర్పాటు,చెక్ డ్యాం,పండ్ల తోటల పెంపకంపారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ కార్యాలయాలలో సోలార్‌లను ఏర్పా ట్లు చేయడంపై చర్చించారు. తగు ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందు కు సాగాలని ఎంపీడీవో భాస్కరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సదానందం ఏపిఎం గీత ఉపాధి హామీ టిఏలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు పాల్గొన్నారు.

## భార్య పిల్లల బాగోగులు చూడని ప్రభుత్వ ఉద్యోగిపై క్రమశిక్షణ చర్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తరచుగా గృహహింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగినీ విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పనిచేస్తున్న కె.రవీం దర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నా డని ఆయన భార్య జిల్లా కలెక్టర్‌ని కలిసి ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువు రికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె రవీందర్ సహకరించ లేదు. గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్‌కు హాజరు కాలేదు.ఇట్టి విషయం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదించడంతో ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం కె రవీందర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా నియమితులైన ఆకుల కిరణ్‌కు ఘన సన్మానం

**సూర్య మంథని**



మంథని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా నియమితు లైన మంథనికి చెందిన ఆకుల కిరణ్‌ను బుధవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనం గ సన్మానించారు. ఈ సన్మానంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడు దుల వెంకన్న, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కమాన్ పూర్ మండల అధ్యక్షుడు అన్వర్, మాజీ సర్పంచ్‌లు దోరగొల్ల శ్రీనివాస్, కర్ణ కృష్ణ, భీముని వెంకటస్వామి,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్య క్షుడు ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు రాం రాజశేఖర్, కాసిపేట బాపు, సమ్మయ్య, గట్టయ్య, కొండ మహేందర్, ఎరుకల సురేష్, చంద్రు విజయ్, అరెల్లి వరుణ్, పోగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ నోటీసులు తీసుకోవడానికి రైతుల నిరాకరణ

**- గోడలకు అంటించిన రెవెన్యూ అధికారులు**

**- పోలీసు పహారాలో....**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ రైతులు భూసేకరణ నోటీసు లు తీసుకోవడానికి నిరాకరించారు. బుధవారం రామగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.మహేష్ పోలీసుల సహకారంతో మేడిపల్లి శివారు కు చెందిన ప్రభుత్వ, పట్టా భూములకు చెందిన నోటీసులు ఇవ్వడానికి రాగా గ్రామంలో రైతులతో కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది. మేడిపల్లి-రామగిరిఖిల్లా శివారులో సుమారు 203 ఎకరాల ప్రభు త్వ, పట్టా భూములను తీసుకోవడానికి పబ్లిక్ నోటిఫికేషన్ జారీతో పాటు గ్రామ సభ పూర్తి చేశారు. ఈ క్రమంలో సుమారు 56 మంది రైతులకు కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో ఆయన ఈ నోటీసులతో గ్రామంలో రైతుల వద్దకు వెళ్లగా తీసుకో వడానికి పలువురు రైతులు నిరాకరించారు. పోలీసులు పహారాలో ఎలాంటి గొడవలు జరగకుండా నోటీసులను గోడలకు అంటించారు.

# సరైన బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా...

## - విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ నాయకులు విద్యార్థులతో కలిసి మండల కేంద్రానికి సరైన బస్సు సౌకర్యం కల్పించాలని టైం కు రావడంలేదని వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సుమారు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కలెక్టర్ డిఎం రావాలి అంటూ నినాదాలు చేశారు. దీనితో ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించాము అలాగే జిల్లా బస్ డిపో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించాం కానీ ఇప్పటికి మండల కేంద్రానికి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయలేదు, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న




పాపాన పోలేదు, సరైన సమయానికి రాక విద్యార్థులు చదువుకు దూరం అవుతూ లేటుగా వెళ్తే పాఠశాల బయట నిలబడాల్సిన పరిస్థితి. సరైన బస్సు సౌకర్యం లేక బస్సులో సుమారు 200 మందికి పైగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత, మేము విద్యార్థుల సమస్యల గురించి రోడ్డుపై బైఠాయిస్తే డి ఎం ఫోటోల కోసం ఫోజులు కొడుతున్నారా అని అనడం సరికాదు అన్నారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించిన ఏ ఒక్క అధికారి కూడా రాలేదు అంటే విద్యార్థుల సమస్యలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ధర్నాను చెదరగొట్టేందుకు పోలీస్ సిబ్బంది ప్రయత్నించగా విద్యార్థులు మాకు ఏదో ఒక అధికారి హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని అన్నారు. అనంతరం విద్యార్థి మాట్లాడుతూ బస్సు డ్రైవర్, కండక్టర్లు బస్సులు ఆపడం లేదు పైగా తిడుతున్నారు. ప్రతిరోజు పాఠశాలకు చేరుకునేసరికి లేట్ అవుతుంది క్లాసులు రోజు మిస్ అవుతూనే ఉన్నాం. అలాగే సాయంత్రం రోజు ఇంటికి చేరుకునేసరికి 8 గంటలు అవుతుంది అన్నారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి వీర్నపల్లి సిబ్బందితో కలిసి ధర్నా స్థలానికి చేరుకొని డిఎంకు ఫోన్ చేసి విద్యార్థులతో మాట్లాడించి రేపటి నుండి అదనంగా బస్సులు పంపించాలని విద్యార్థి కోరగా అలాగే సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగానే డి ఎం ఓ హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు. ఒకవేళ సరైన బస్సు సౌకర్యం కల్పించకపోతే జిల్లా బస్ డిపో కార్యాలయాన్ని ముట్టడిస్తామని విద్యార్థి ఫోన్లో మాట్లాడి హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా టాటా ఏఐఏ సంకల్ప ర్యాలీ

## - 100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జీవిత బీమా ఏజెంట్లు, ఉద్యోగులు భారీగా సంకల్ప ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జగిత్యాల పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జీవిత బీమా పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు."దేశభక్తి ఉన్న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఉండాలి. కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జీవిత బీమా



తప్పనిసరి"ఉండాలని ఉద్దేశంతోనే ర్యాలీ చేసినట్లు తెలిపారు. కుటుంబ పెద్దగా మనపై ఆధారపడిన మన కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలవడానికి ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి జీవిత బీమా పాలసీలు తీసుకోవాలని తెలిపారు. టాటా ఏఐఏ జీవిత బీమాలో ప్రజల అవసరాలకు తగినట్లుగా అద్భుతమైన సరికొత్త పాలసీలు ఉన్నాయని ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ర్యాలీలో 100 మీటర్ల జాతీయ పతాకాన్ని పట్టుకుని, సుమారు 200 మంది సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ టాటా ఏఐఏ ఆఫీసు నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, తహసీల్దార్ చౌరస్తా గుండా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ మహేష్, లీడర్లు సృజన్, గూడెల్లి రాజు, రాగల రాజేందర్, బాపురెడ్డి, పవన్, అనిల్, రవికుమార్, లావణ్య, జయంతి, హరీష్, సాయికృష్ణ, అడ్వైజర్లు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాత ఆందోళన

## - తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ధర్నా

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద యూరియా కోసం అన్నదాతలు ధర్నా నిర్వహించారు. వర్షంలో తడుస్తూ ఆందోళన చేపట్టారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరి నాట్లు వేసి నెలరోజులు దాటిన పైరుకు యూరియా మొదటి దశలో కూడా వేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.మాజి ఎంపీటీసీ ఎగదండి స్వామి రైతులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలలో ఎన్నడూ యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే యూరియా కొరత ఏర్పడిందని, వెంటనే రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి తహసిల్దార్ మారుతి రెడ్డి చేరుకొని రైతులతో మాట్లాడి ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికి యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు.దింతో రైతులు ఆందోళన విరమించారు.

# చందుర్తిలో గణేష్ మండపానికి ఖరపూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో స్థానిక పోచమ్మ దేవాలయం సమీపంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపానికి ఖరపూజ కార్యక్రమం ను మోతే బాబు (ఎన్నారై) స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సత్యంతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పులి సత్యం మాట్లాడుతూ మండపానికి కావాల్సిన దాదాపు లక్ష రూపాయలు వరకు బాబు ఇవ్వడం చాలా సంతోషం అని అన్నారు. గణేష్ విగ్రహాలు తెచ్చేటప్పుడు, మండపాలు వేసేటప్పుడు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త పడాలని ఈ సందర్భంగా యువకులకు సూచించారు. మండపానికి సహకరించిన మోతే బాబుకు కింగ్స్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం దారం చంద్రం, సతీష్, కింగ్స్ యూత్ సభ్యులు మోతే శ్రీనాథ్, మోతే రాజు, మోతే సన్నీ, బొడ్డు అన్వేష్, సాయి,అభి, ఆదర్శ్, ఇమ్రాన్, బొల్లు మహేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపికి సన్మానం

**సూర్య కొనరావుపేట**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపికి మండల శాఖ ఉపాధ్యక్షుడు చింతల పరుశురాం మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి, మండల అధ్యక్షుడు మిర్యాల్కార్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎల్లారెడ్డిపేట ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, నాయకులు జింక వెంకటి, డాక్టర్ మల్లేశం, దుర్గం తిరుపతి, కదర్ల వికాస్, లంబ వేణు, చల్లా జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు గ్రహీతకు విహెచ్పి జాతీయ కార్యదర్శి సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు డా.కాయితి శంకర్‌కు జర్నలిజం విభాగంలో పేద ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటు వివిధ కథనాలు రాసినందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డులను టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ ఈ నెల 17 న షోలాపూర్‌లో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ కాయితి శంకర్‌కు ప్రధానం చేయగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మాధవ నిలయంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి ఆకారపు కేశవరావజు డా.కాయితి శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థంగా పేద ప్రజలకు సేవ చేసినపుడే గుర్తింపు వస్తుందని ఈ అవార్డు రావడం చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణచారి, బెజ్జెంకి సుభాష్ విహెచ్‌పి జిల్లా సహకార్యదర్శి, బొమ్మెర సత్యం సేవా భారతి జిల్లా ప్రముఖ్, జిల్లా సేవా సహ ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్,సీనియర్ నాయకులు గుడి మల్లికార్జునరెడ్డి, గోగూరి మహిపాల్ రెడ్డి, పట్ట, మాజీ ఎంపీటీసీ గడ్డం చంద్రమోహన్ రెడ్డి,సింగిరెడ్డి వినోద్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ చిలువరి ప్రసాద్, నాయకులు కిషన్ రెడ్డి, గంగయ్య,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల మండల కేంద్రంలోని ఇందిరా చౌక్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మానాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమ్ జలపతి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, కొమ్ము రవీందర్, జక్కు మోహన్, వంశీ, పల్లి గంగాధర్, గడ్డం స్వామి, గండి అశోక్, సనుగుల గంగాధర్, ఎర్రం రాజలింగం, నారవేణి నర్సయ్య, పల్లికొండ వినయ్, అంబటి శ్రీధర్, బొల్లి దేవేందర్, గణేష్, మల్లేశం, సూరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

## - అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

సూర్య, హుజురాబాద్



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణత శాతం పెంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆమె సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరమ్మతులు చేసే పనులు పరిశీలించి నాణ్యతతో చేయాలని సూచించారు. మరమ్మతుల విషయంలో అధికారులను పలు విషయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని మంచి విద్యను పొందాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరం లేదని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని ప్రిన్సిపల్ ఆంజనేయ రావు అడిషనల్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం సమిష్టిగా పిల్లలకు అందించిన ఐడి కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ఆధ్వ ర్యంలో వందలాది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ తానాజీని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ మీస రమేష్, అధ్యాప కులు కే. సుగుణ, ప్రసాద్, జి. తులసీ దాస్, కె.వి వాసుదేవరావు, కే.మురళీ మోహన్, జే. విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం, వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌లు తనిఖీ చేసిన కమిషనర్

సూర్య జమ్మికుంట



ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్‌లలో ఉంచుతున్నారని, క్యాన్‌లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిఫై ఉన్న క్లోరిన్‌నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హోల్ సేల్ షాపును తనకి నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన కరీంనగర్ జిల్లా సీపీఐ ప్రతినిధులు

సూర్య కరీంనగర్




భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్‌లో నేటి నుండి 22వ తేదీ వరకు జీడిమెట్ల గాజులరామవరం మహారాజా గార్డెన్స్‌లో మూడు రోజుల పాటు జరగనున్నాయని, ప్రారంభం రోజైన బుధవారం మహాసభల్లో పాల్గొనేందుకు సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సిపిఐ ప్రతినిధులు హైదారాబాద్‌కు తరలి వెళ్లారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ మహాసభల్లో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,వివిధ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయనున్నామని, గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై, పార్టీ,ప్రజాసంఘాల పని విధానంపై సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని,కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు జిల్లాలో నెలకొన్న సమస్యలపై మహాసభలో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నామని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. మహాసభలకు వెళుతున్న ప్రతినిధుల బస్సును సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి జండా ఊపి ప్రారంభించారు.మహాసభలకు వెళ్ళిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, అందె స్వామి, బోయిని, అశోక్,గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్యతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజా సంఘాల ముఖ్య నాయకులు ఉన్నారు.

## ప్రమాదపుటంచున విద్యుత్ స్తంభం

**- విద్యుత్ స్తంభం అమర్చాలని గ్రామస్తుల వినతి**

సూర్య రామడుగు



రామడుగు మండల కేంద్రంలోని ఏడవ వార్డు కురుమవాడలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా పొంచి ఉంది.ఈ సందర్భంగా ఏడవ వార్డు కాలనీలోని ప్రజలు విద్యుత్ శాఖ దృష్టికి తీసుకుపోయినప్పటికిని నేటివరకు ప్రమాదకరంగా ఉన్న సిమెంట్ స్తంభాన్ని మార్చడం లేదని వాపోయారు. వర్షాకాలంలో పగుళ్లు పట్టి ప్రమాదకరంగా వంగి ఉన్నకరెంటు స్తంభం ఎప్పుడు కూలిపోతుందో అనేభయాందోళనకుప్రజలు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికార యంత్రం వెంటనే మరమ్మతులు చేపట్టి నూతన విద్యుత్ స్తంభాన్ని అమరచాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సూర్య, వీణవంక

స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, చీరాల ఐలయ్య యాదవ్, ఇల్లంతకుంట ధర్మకర్త మధుకర్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మేక వీరయ్య, జగదీశ్వర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సలీం, మోటం శ్రీనివాస్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇలా పట్టుకున్నారు... అలా వదిలేశారు...

**- పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు వదిలేయడంపై ఆరోపణలు**

**- పోలీసుల తీరుపై బాధితుల ఆగ్రహం**

సూర్య రామడుగు



రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన వరాల రామ్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన సర్వేనెంబర్ 356లో గత రెండు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు వాగు పక్కకు నిర్మించిన చెక్ డ్యాం కొట్టుకుపోయి మూడు ఎకరాల పొలం వరద కోతకు గురైంది. కాగా బుధవారం గ్రామంలోని కొంతమంది ఇసుక వ్యాపారులు ట్రాక్టర్ల ద్వారా వరద కోతకు గురైన పట్టా భూమిలో నుండి అక్రమంగా ఇసుకను పట్టపగలే తరలిస్తుండగా రైతు రామ్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే పోలీసులు వచ్చి అక్రమంగా ఇసుకను తవ్వుతున్న క్రమంలో రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు.కానీ పట్టుకున్న మరుక్షణమే ఆ ఇద్దరు కానిస్టేబుళ్లు అక్రమంగా నింపిన ఇసుక ట్రాక్టర్లను వదిలిపెట్టారు. ఇంతే కాకుండా ఇలా పోలీసులు వస్తుంటారు,వెళుతుంటారు అంతే తప్ప మమ్మల్ని ఆపేది ఎవరు మమ్మల్ని అడిగే వాళ్ళు ఎవరు అంటూ ఇసుక వ్యాపారులు రైతు రామ్ రెడ్డిని హేళన చేశారంటూ జరిగిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## వస్తువుల వితరణ

సూర్య కరీంనగర్ టౌన్



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్లో బండారి రాజేందర్ హరీష 25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కొత్తవాణి రాకేష్ సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. మహిళలకు గొడుగులు పంపిణీ పిల్లలకు బుక్స్ పలకలు వాటర్ బాటిల్స్ పంపిణీ,అలాగే స్టీల్ బాక్సులు పంపిణీ, స్వీట్స్ పంపిణీ బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, కొత్త వాణి రాకేష్ పాల్గొనడం జరిగింది.

## బీసీల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

సూర్య కరీంనగర్

బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి అసలు చిత్తశుద్ధి లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఒక్క బీసీ అభ్యర్థిని కూడా సూచించలేని పరిస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. కేవలం బీసీ రిజర్వేషన్ల పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీని నిలబెట్టిన ఘనత ఎన్డీఏదేనని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది కేవలం బిజెపి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.అలాగే తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేటినుండి జిల్లాస్థాయి చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ


సూర్య కరీంనగర్



జిల్లా పాలనావిభాగం, విద్యాశాఖ మరియు పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న జిల్లా స్థాయి ఆంగ్ల చేతివ్రాత పోటీల నమోదు ప్రక్రియ ఆగష్టు 21 వ తేదీ నుండి ప్రారంభం కానుందని పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు తెలిపారు. చేతివ్రాత పోటీలలో పాల్గొనదలచుకున్న కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆగష్టు 21,2025 నుండి ఆగష్టు 31,2025 లోపు తమ వివరాలను క్రింద ఇవ్వబడిన గూగూల్ ఫాం లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించి నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ పోటీలను ఆదివారం, సెప్టెంబర్ 7,2025 వ తేదీన కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గురించి ఏమైనా సందేహాలు ఉంటే కార్యక్రమ సమన్వయకర్త దిడ్డి.అభినవ్ ను 8686080005 నంబరు ద్వారా సంప్రదించవల్సిందిగా తెలిపారు. గూగూల్ ఫాం లింక్:https://forms.gle/gJ6rwegL2s8uJngu7

# కార్పొరేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ అక్రమాలు

**- ఈ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తించదని రోగి నుండి డబ్బులు వసూలు**
**- విషయం బయటికి తెలియడంతో రోగి బంధువులకు డబ్బులు తిరిగిచ్చిన ఆసుపత్రి యాజమాన్యం**
**- ఒకే చికిత్సకు ఆరోగ్యశ్రీ నుండి రోగుల నుండి డబ్బులు దండుకుంటున్నట్టు ఆరోపణలు**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు వైపు గల ఓ కార్పొరేట్ హాస్పిటల్ బ్రాంచ్‌లో ఆరోగ్యశ్రీ పేరిట అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి చికిత్స ఉచితంగా అందిస్తామని ప్రచారం చేసుకుంటున్న ఆ కార్పొరేట్ హాస్పిటల్ యాజమాన్యం వారి ప్రచారాన్ని నమ్మి చికిత్స కోసం వస్తే ఈ వ్యాధికి చికిత్స ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదని, ఒకవేళ వస్తే డబ్బులు తిరిగిస్తామని నమ్మించి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీలో అర్హత పొందితే రోగికి చికిత్స, భోజనం, మందులు, రక్త పరీక్షలతో పాటు రోగికి రావడం పోవడానికి బస్సు చార్జీలు కూడా చెల్లించాలి. అయితే ఆ కార్పొరేట్ హాస్పిటల్‌లో మాత్రం చికిత్స మాత్రమే ఉచితం, మిగతా వాటికి డబ్బులు చెల్లించాల్సిందే అని రోగుల నుండి డబ్బులు వసూలు



చేస్తున్నట్టు తెలిసింది. తాజాగా రాయికల్ మండల కేంద్రానికి చెందిన మ్యాకల రాజమల్లు అనే వ్యక్తి గుండెకు సంబందించిన వ్యాధికి చికిత్స కోసం ఆ కార్పొరేట్ హాస్పిటల్‌లో చేరి ఆరోగ్యశ్రీ లో అప్లై చేసుకున్నాడు. గుండెకు సంబందించిన పర్మనెంట్ పేస్ మేకర్ చికిత్స కోసం ధరఖాస్తు చేసుకోగా ఆరోగ్యశ్రీలో అప్రూవ్ అయ్యింది. అయితే ఆరోగ్యశ్రీలో ఆ చికిత్స లేదని, మీరు రూ ఒక లక్షా ముప్పై వేలు కడితేనే చికిత్స చేస్తామని తేల్చి చెప్పారని రాయమల్లు బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో అడ్వాన్స్ గా రూ 50,000 ఇవ్వాలని డిమాండ్ చేయగా ఆ డబ్బులు కార్పొరేట్ హాస్పిటల్ లో భాగస్వామికి చెందిన మరో న్యూరో హాస్పిటల్ లో డబ్బులు చెల్లించామని, డబ్బులు చెల్లించిన రెండు రోజులకు చికిత్స చేశారని రోగి బంధువులు వాపోయారు. ఈ విషయం హాస్పిటల్ లోని ఆరోగ్య మిత్రకు ఫిర్యాదు చేయడంతో ఉచితంగా అందించవలసిన చికిత్సకు డబ్బులు తీసుకున్నారని ఆ కార్పొరేట్ హాస్పిటల్ పై ఆరోగ్య మిత్ర ఆరోగ్యశ్రీ హెడ్ ఆఫీసుకు ఫిర్యాదు ఫార్వార్డ్ చేయగా ఆరోగ్యశ్రీ అనుమతి రద్దు అవుతుందని భయపడ్డ ఆసుపత్రి యాజమాన్యం డబ్బులను తిరిగి రోగు ల బందులకు అప్పగించారని తెలిపారు. అయితే అమాయక ప్రజలు ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నాయని నమ్మి ఆ కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళితే రోగుల నుండి అందిన కాడికి దండుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ సంస్థ జగిత్యాలలో ఆరోగ్యశ్రీ గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న సేవలపై నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.






# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- గంభీరావుపేట మండలంలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**సూర్య గంభీరావుపేట**

పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతి భవన్‌లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పశువులకు





సంబంధించి డైట్ చార్ట్ తెలుగులో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 17 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థాని కంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని, లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ జిల్లా ఉపాధక్షుడు తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లబ్ధిదారులు, సంబందిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధన కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

**- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది**

**సూర్య చందుర్తి**

భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయసాధన కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రధాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీఅని అయన ఆశయ సాధనకు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్ పులి సత్యం మేకల గణేష్, దూది శ్రీనివాస్, సంతపురి బాలు, డైరెక్టర్ ఇందూరి మధు, ధరంపూరి శ్రీనివాస్, ఆదిత్య రెడ్డి, తుపాకుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న జలపాతం...

**- ఆలాదం పంచుతున్న పాండవలొంక**
**- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్**
**- శ్రావణమాసంలో పర్యాటకుల సందడి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎత్తయిన ప్రాంతం నుంచి జాలు వారుతున్న నీళ్లతో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫరాన్పేట్ వెన్నంపల్లి శివారులోని రామగిరి కిల్లా గుట్టల సమీపంలో నెలకొన్న పాండవలొంక జలపాతం పర్యాటకులను కనువిందు చేస్తుంది. చుట్టు ఎతైన గుట్టలు అందమైన అడవి జాలువారుతున్న జలపాతం పర్యాటకులను కనువిందు చేస్తుంది ప్రతి ఏడాది శ్రావణమాసంలో పర్యాటకులు తరచూ వస్తుంటారు. జలపాతానికి పక్కనే గల శ్రీరామ ఆంజనేయుని విగ్రహాలు ఉండడం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆహ్లాదాన్ని స్వీకరించి వెళ్తుంటారు. కాల్వ శ్రీరాంపూర్ మీదుగా వెన్నంపల్లి నుంచి ముత్తారం వైపు వెళ్లే మార్గంలో జాఫరా?న్పేట్ నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్తే ఈ జలపాతం వస్తుంది. చుట్టూ సుమారు 100 ఎకరాల మీద బండరాళ్లతో పచ్చిక బయలు ఉన్న ఈ ప్రాంతంలో వనభోజనాల కోసం ఈ శ్రావణమాసంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు ద్వాపర యుగంలో పాండవులు కొన్ని రోజులు ఇక్కడ వనవాసం చేయగా ఈ ప్రాంతాన్ని పాండవ లొంక అని పిలుస్తుంటారని పెద్దలు చెబుతుంటారు ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**
**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**



పెద్దపెల్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంతానికి నిధులు కేటాయించి పాండవ లోంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ద్వాపర యుగంలో పాండవులు ఈ ప్రాంతంలో కొద్ది రోజులు వనవాసం చేయడం ఈ ప్రాంత వాసులం ఎంతో అదృష్టవంతులం. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం.

## వరదల్లో గల్లంతై మృతి చెందిన కుటుంబాలకు మంత్రి అడ్లూరి పరామర్శ

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల పట్టణంలోని టిఆర్ నగర్ 47, 48వ వార్డులకు చెందిన హసీనా, సమీనా, ఆఫ్రిన్ మహిళలు మహారాష్ట్ర నుండి తిరిగి వస్తుండగా ఉద్గిర్ జిల్లా కేంద్రం సమీపంలో వరదల్లో గల్లంతు అయి మరణించ డంతో వారి కుటుంబ సభ్యులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు బుధవారం పరామర్శించారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ దైవ క్షేత్ర దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం అన్నారు. మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయంతో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడి ఆర్థిక సహాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. బాబుకు మెరుగైన వైద్యం అందిస్తాం అని తెలిపారు. మరణించిన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని, వారు చిరు వ్యాపారాలు చేసుకోవడానికి మైనార్టీ వెల్ఫేర్ నుండి రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ ఆచూకీ కోసం అక్కడి అధికారులతో మాట్లాడి తొందరలోనే ఆ మహిళ ఆచూకీ కూడా తెలిసే విధంగా చర్యలు చేపడతామని వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి, తిరుపతి, సిరాజ్, నాగేంద్ర తదితర నాయకులు ఉన్నారు.

# సంకల్పం గట్టిదైతే సక్సెస్ నీ వెంటే....



జీవితం అనేది ఒక నిశ్చల ప్రస్థానం కాదు. ఎప్పటికప్పుడు మారుతూ ఉండే సవాలు.విద్యార్థి జీవితం అయితే మరింత స్పష్టమైన పరీక్ష ప్రహసనం.పుస్తకాలు, పరీక్షలు,అవకాశాల కోసం పోరు ప్రతి అడుగు పరీక్షే.ఈ పోరాటంలో విజేతగా నిలవాలంటే కావలసింది సంకల్ప బలం.ఆ సంకల్ప బలమే మనల్ని కన్నీటి లోయల నుండి విజయ శిఖరాలకు చేర్చుతుంది. ఒకసారి మనసులో నాటిన సంకల్ప విత్తనం ఒక దృఢమైన ఆలోచనగా పెరిగి విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది.సంకల్పబలం ఒక సాధారణ విద్యార్థిని అసాధారణ వ్యక్తిగా తీర్చిదిద్దే మంత్రం. పరీక్షల ఒత్తిడిలోనైనా,ఫెయిల్యూర్‌ని మోయడంలోనైనా, సాధన నిలిచిన చోట నుండి మళ్లీ మొదలుపెట్టే ధైర్యం సంకల్పబలం.విజయం ఒక్కరోజులో రాదు ప్రతిరోజు సంకల్పంతో ముందడుగు వేసిన వాడికి దక్కుతుంది. కనిష్ట వనరులు ఉన్నప్పటికీ గరిష్ట లక్ష్యాలు చేరుకోవాలన్న తపన ఉన్నప్పుడు సంకల్ప బలమే ఆయుధం అవుతుంది.విద్యార్థి జీవితంలో ఒకచోట అలసట వస్తుంది.ఓటమి ముఖంలో నిటారుగా నిలబడే గుణము,బలహీనతల్ని బలాలుగా మార్చే అంతర్గత శక్తి సంకల్పం.సంకల్పం ఉంటే పేదరికం కూడా ప్రేరణగా మారుతుంది చిన్నతనంలో విద్యను కొనసాగించడానికి ఉదయం పత్రికలు పంచి చదువుకున్న కలాం గారు, తనలోని విజ్ఞానదాహాన్ని తీర్చుకోవడానికి ఎన్నో కష్టాలను భరించారు.కేవలం కలలకే పరిమితం కాకుండా,వాటిని కార్యరూపంలో చూపించడానికి కష్టపడ్డారు."చిన్న కలలు కనొద్దు,పెద్ద కలలు కనండి.ఎందుకంటే పెద్ద కలలు మాత్రమే మనసును కదిలిస్తాయి"అన్న ఆయన మాటలు ఎప్పటికీ విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకం.శాస్త్రవేత్తగా ఇండియాలో మిసైల్ టెక్నాలజీ అభివృద్ధి చేసి,దేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబిగా నిలబెట్టారు.అగ్ని, ప్రథ్వీ వంటి క్షిపణి ప్రాజెక్టుల వెనుక ఆయన సంకల్పమే ప్రధాన శక్తి.అంతరిక్ష పరిశోధనలోనూ,రక్షణ శాస్త్రంలోనూ ఆయన చేసిన కృషి దేశాన్ని గర్వపడేలా చేసింది.చివరికి, భారతదేశపు మొదటి "ప్రజల రాష్ట్రపతిగా" ఆయనను దేశం కీర్తిపొందించింది.కలాం గారి జీవితం మనకు చెబుతున్న ఒకే ఒక సత్యం – సంకల్పం గట్టిదైతే సక్సెస్ నీ వెంటే అని.ఆయన చూపిన మార్గం మనందరికీ ఒక దీపస్తంభం. కష్టాలు ఎంత ఉన్నా,పరిస్థితులు ఎలా ఉన్నా, మనసులో దృఢ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ఆయన మనముందు నిరూపించారు. సంకల్పం అంటే లక్ష్యాన్ని తేల్చుకోవడమే కాదు,దాన్ని సాధించేదాకా నిలబడటం.ఆశలను వదలకుండా, అవకాశాలను వెతుక్కుంటూ, కఠినమైన మార్గాన్ని అధిగమిస్తూ ముందుకు సాగిన వారికి ఓటమి అనే పదమే తెలియదు .మీరు ఎదుర్కొంటున్న అడ్డంకులు, ఒత్తిడిలు, నిరాశలన్నీ విజయానికి ముందుగా పరీక్షించే సాధనాలు.ఒక పరీక్ష ఫెయిల్ అవ్వడం ఓ జీవితపు ఫెయిల్యూర్ కాదు.ఒక అవకాశం కోల్పోవడం అన్ని అవకాశాలకు మూత కాదు. అవమానాలు మన చరిత్రను చెరిపేయలేవు, కష్టాలు మన లక్ష్యాన్ని మసకబార్చలేవు.సంకల్పం అనేది మనిషిని ఏమవలేనన్న ఆకాంక్ష నుంచి ఏమవగలవన్న నమ్మకానికి తీసుకెళ్తుంది. సంకల్ప బలం విద్యార్థులకు లక్ష్యాన్ని చేరే మార్గం చూపిస్తుంది.అడ్డంకులు ఎదుర్కోవడంలో ధైర్యం ఇస్తుంది.ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఆలస్యాలు అధిగమించడంలో సహాయపడుతుంది. వినయం,క్రమశిక్షణ పెంచుతుంది. నిరాశను ఆశగా మార్చుతుంది,సమయం విలువని నేర్పుతుంది.సంకల్పం అనేది కేవలం ఓ తలంపు కాదు,అది మనలో బలంగా వేలునుకున్న నమ్మకం.ఒక లక్ష్యం సాధించాలని ఉవ్వెత్తున లేచిన ధైర్యం.ప్రతిరోజూ గడియారా నికన్నా ముందుగా లేచి చదువుకోవాలన్న పట్టుదల. ఫోన్,టీవీ వదిలిపెట్టి పుస్తకాలతో స్నేహం చేయాలన్న ఉత్సాహం. మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుటలో మధ్యలో అలసిపోతే ఓసారి కళ్ళెత్తి మీ తల్లిదండ్రులను చూడండి .మీరు చదవాలన్న కల కోసం వారు పడుతున్న త్యాగాలను గుర్తు చేసుకోండి.ఎంతమంది విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి చదువు మానేస్తున్నారో ఊహించండి.మీరు చదవడం కేవలం మీ వ్యక్తిగత విజయానికి మాత్రమే కాదు మీ కుటుంబ అభివృద్ధికి కూడా కీలకం. విజయం బయట లేదు,అది మీ లోపలే ఉంది. ఒక అడుగు ముందుకు వేయాలన్న సంకల్పమే శతమానం దారిని చూపిస్తుంది.మీరు చేసే ప్రతి చిన్న శ్రమ మీ భవిష్యానికి బలమైన ఇటుకగా మారుతుంది.విద్యార్థులారా ఎవరు మీ మీద నమ్మకం పెట్టుకోకపోవచ్చు,మీరు మాత్రం మిమ్మల్ని నమ్మండి. ఈ ప్రపంచంలో గొప్పదనాన్ని సాధించడానికి గొప్ప వనరులు అవసరం లేదు.గట్టి సంకల్పం ఉంటే చాలు,విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చేస్తుంది.మీ ప్రయాణంలో సంకల్పం స్నేహితుడైతే విజయం గమ్యం అవుతుంది.మీలో నాటబడిన సంకల్పం అనే విత్తనం చిన్నదిగా ఉండొచ్చు కానీ అది పెరిగితే ఓ చెట్టు కాదు చెరగని చరిత్ర అవుతుంది. ఎందుకంటే సంకల్పం గట్టిదైతే సక్సెస్ నీ వెంటే...



**ముల్కల కుమార్**
8919422721

**( విద్యార్థుల కోసం సూర్య ప్రత్యేక కథనం)**

## పోలీసులపై మందుబాబుల దాడి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కర్తవ్యం నిర్వహనలో ఉన్న పోలీసు సిబ్బందిపై మందుబాబులు దాడి చేసిన ఘటన కోరుట్ల పట్టణంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై చిరంజీవి వివరాల ప్రకారం పట్టణంలోని తాళ్ళచెరువు సమీపంలో కొందరు యువకులు మద్యం తాగుతూ గొడవలు చేస్తున్నారు. గమనించిన చుట్టుపక్కల వారు 100నెంబర్‌కు డయాల్ చేసి ఫిర్యాదు చేశారు. వాటి ఫిర్యాదుతో హెడ్ కానిసేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ జావిద్ లు సంఘటన స్థలానికి వెళ్లగా, పోలీసులను గమనించిన యువకులు పరారయ్యారు. కాగా అక్కడే ఉన్న యాసన్ ను పోలీసులు పంపించే క్రమంలో కానిస్టేబుల్ జావీద్ పై దాడి చేసి గాయపరిచాడు. గాయాలపాలైన జావీద్ ను స్థానిక ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## చొప్పదండి కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా కుమార్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి కురుమ యువజన సంఘం అధ్యక్షులుగా జిట్టా కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నిట్టు మునేష్, క్యాషియర్ పెద్ది సంపత్, కార్యదర్శి రాజన్న రాజు సంయుక్త కార్యదర్శి బండారి రాజు, కార్యవర్గ సభ్యులు యముండ్ల జగన్ జిట్ట శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా జిట్టా కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, యువత ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం కృషి చేస్తానని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే పథకాలు చేపడతానని, అందరి సహకారం ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ కుల పెద్దలు, నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ) రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూభారతదేశంలోఆధునికరణ ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల మాజీ సర్పంచ్ కొల రమేష్ మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శీను జెట్టిపల్లి వీరయ్య తడగొండ నర్సిమ్ బాబు ,హనుమంతు, నరసయ్య, అంజయ్య, బాపురాజు, ఆంజనేయులు, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన దివ్యాంజలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి హుజురాబాద్ కు చెందిన దివ్యాంజలి ఎంపికయింది. రాష్ట్ర స్థాయిలో ఆమెకు 35వ ర్యాంక్ సాధించి ఎంపికైంది. దివ్యాంజలి ఎంపిక పట్ల కబడ్డీ క్రీడాకారులు గంద్ర సమ్మిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, మోటం రవీందర్, దామోదర్, సారయ్య, మహేష్, బాలకృష్ణ లు హర్షం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్‌లో బి.జె.పికి భారీ షాక్

### గులాబీ కండువా కప్పుకున్న ఈటెల అనుచరులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ లో బిజెపికి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రధాన అనుచరులుగా పేరుపొందిన పలువురు బుధవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. జూపాక సింగిల్ విండో చైర్మన్అనుమల్ల శామ్‌సుందర్ రెడ్డి , రిటైర్డ్ డిఈఇ కట్కూరి మల్లా రెడ్డి, రాజపల్లి మాజీ ఉపసర్పంచ్కట్కూరి కోమల్ రెడ్డి , సీనియర్ నాయకులుఅనుమల్ల రాజి రెడ్డి లకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిజెపి ప్రజల ప్రయోజనాల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల్లో గుర్తుంచుకోనేలా ఉండడం తో కౌశిక్ రెడ్డి గారి నాయకత్వంలోనే సాధ్యం అని భావించి పార్టీలో చేరామని అన్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న తపన మాకు ఎంతో నమ్మకం కలిగించిందని, అందుకే మేమంతా ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం అని, త్వరలో జరిగే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలో హుజురాబాద్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ...హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని , అందరం కలిసి స్థానిక సంస్థలో హుజురాబాద్ లో గులాబీ జండా ఎగరవేస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్,ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, పి. శంతన్ రెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన డీఈవో..

### వంటలు సరిగా వండనందుకు షోకాజ్ నోటీస్.. డీఈవో చైతన్య జైని

**సూర్య రామడుగు**



నిర్లక్ష్యంగా వంటలు వంటినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పై డి యు చైతన్య జైని షోకాజ్ నోటీసు జారీ చేసిన ఘటన రామడుగు మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే రామడుగు మండలం మండల ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. సందర్శించిన సమయంలో కందిపప్పును వాడకుండా పూర్తిగా నీళ్లతో కూడిన సాంబార్ వడ్డించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరదా దేవికి షోకాజు నోటీస్ జారీ చేశారు..

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మర్రి శ్యామల అన్నారు. బుధవారం కమాన్పూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిషన్ పరివర్తన బాలల సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉందని ఈ ప్రమాద బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్వల్పకాలిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితంలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సే నో టు డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది రేణిగుంట్ల సతీష్, హరీష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా గోపాడి సురేందర్ రావు

**సూర్య కోనరావుపేట**



బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమితులైన గోపాడి సురేందర్ రావు ను కోనరావుపేట మండల కేంద్రంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉద్యోగాలు పొందడం కాకుండా

# ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

### -వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జెఎన్టియు హైదరాబాద్ వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ అండ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) స్థాపనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ప్రొఫెసర్ ఆర్ శ్రీదేవి నేతృత్వంలో జెఎన్టీయూ హైదరాబాద్



పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనుబంధ కళాశాలలో ఇట్టి కార్యక్రమాలను వైస్ ఛాన్సిలర్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మంథని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యువ అంకుర సంస్థలకు, ఔత్సాహికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావులు ఆన్ లైన్ ద్వారా విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు 15 రోజుల పాటు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, ప్రభుత్వ ఫండింగ్ స్కీంల, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అవగాహన సదస్సులో 15 మంది ఔత్సాహిక విద్యార్థులు అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 500 అంకుర సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేసి ఇందులో ఉన్న ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలీప్ డైరెక్టర్ కన్నెగంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహురుల్లా రూపకల్పనతో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, అలీప్ తరపున ఇంకుబేషన్ మేనేజర్ ఎ.నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజిద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్మెంట్ ఇంచార్జీ కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో టిఎల్ఎం మేలా

**- విద్యాధికారి శ్రావణ్ కుమార్**

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మండల స్థాయి టిఎల్ఎం మేళాను నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్నమైన టిఎల్ఎం లను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్వాలిటీ కోఆర్డినేటర్ శైలజ హాజరై మేళాను ప్రారంభించారు. మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ తో కలిసి శైలజ ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్ఎం లను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు టిఎల్ఎం అవశ్యకత నిర్వహణల గురించి వివరించారు. టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు బోధనా భ్యాసన ప్రక్రియలు అందించవచ్చునని తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే భాగంలో నిర్వహించినట్లు తెలిపారు. టిఎల్ఎం ఉపయోగం నిత్య కృత్యంగా ఉండాలని ఆకర్షనీయమైన టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు అర్థవంతమైన బోధన నాణ్యమైన విద్య అందించవచ్చు అని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన టిఎల్ఎంలలో పది ఉత్తమమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉషారాణి, మధుసూదన్ రావు,బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఆర్పీలు జగన్మోహన్, కనకయ్య,నరేష్,నరేందర్, రవికుమార్, సురేంద్ర స్వామి, కుమారస్వామి,చంద్రశేఖర్లు, సీఆర్పీలు తిరుపతి, శ్రీనివాస్, సుజాతాలు ఉన్నారు.

## జిల్లా వాసికి ఓయూ డాక్టరేటు ప్రధానం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



మెషిన్ లెర్నింగ్ ఆధారిత నెట్వర్క్ ఇన్ట్రూషన్ డిటెక్షన్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన సహాయక ప్రొఫెసరు అక్కెపల్లి శ్రీనివాస్ ఉస్మానియ యూనివర్సిటీ డాక్టరేటు డిగ్రీని తెలంగాణా గవర్నరు చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీనివాస్ ప్రస్తుతం విశాఖపట్టణం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసరుగ శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ నావెల్ ఫ్రేం వర్క్ ఆఫ్ అనోమలి బేసుడ్ నెట్ వర్క్ ఇంట్రుషన్ డిటెక్షన్ బై యూసింగ్ ఫీచర్ ఇంటిగ్రేషన్ విత్ డీప్ లర్నింగ్ టెక్నిక్ రంగంలో చేసిన పరిశోధనలు ఆయన అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి. ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, డాక్టర్ పివి సుధ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధ్యయన ఫలితాలు భవిష్యత్తులో సైబర్ భద్రత రంగానికి కీలకంగా మారనున్నాయి అని వారు తెలిపారు.

## శ్రీ ఆదివరాహస్వామి కమిటీకి దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామి యొక్క పునరుద్ధరణ కమిటీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండోమెంట్ చట్టం ప్రకారం నోటిఫికేషన్లు జారీ ఆగస్టు 19వ తేదీ తర్వాత ఆసక్తి గల వ్యక్తులు కమిటీ సభ్యత్వం కోసం తమ దరఖాస్తులను నిబంధనలలోని ఫారం రెండు ద్వారా నిర్దేశించిన ప్రొఫార్మా లో ఈ నోటీసు తేదీ నుంచి 20 రోజులలోపు హైదరాబాద్ లో దేవాదాయ డైరెక్టర్ మరియు సబ్జెక్ట్ ఆలయం యొక్క జాయింట్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లకు పంపించాలని పేర్కొన్నారు. కాగా గత పాలకవర్గం గడువు పూర్తయి సుమారు 20 నెలలు గడిచిన అనంతరం నోటిఫికేషన్ వచ్చింది. దీనికొరకు గాను ఆశావహులు ఎదురుచూస్తున్నారు. చైర్మన్ పదవి ఎవరికి వరించునో వేచి చూడాల్సిందే.

## గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి

## అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి

**- డి జే నిర్వాహకులకు రూరల్ సీఐ శ్రీనివాస్ సూచనలు**

**సూర్య, బోయినపల్లి**



మండల పరిధిలోని డి.జే యజమానులతో వేములవాడ రూరల్ సీ ఐ సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన, యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు, విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- బీజేపీ జిల్లా నాయకులు, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్**

**సూర్య, కొత్తపల్లి**

ప్రజా సమస్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బిజెపి జిల్లా నాయకులు కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**- మండల కాంగ్రెస్ నాయకులు**

**సూర్య, బోయినపల్లి**



భారత దేశ 6 వ ప్రధాని రాజనీతిజ్ఞుడు అతి చిన్న వయసులోనే దేశానికి ప్రధాని అయిన ఏకైక వ్యక్తి పైలట్ భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా బోయిని పల్లి మండలం తడగొండ గ్రామం లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బోయిని పల్లి మండల కాంగ్రెస్ పార్టీనాయకులులి ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూసరవీందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్ సెస్ డైరెక్టర్ కొట్టేపల్లిసుధాకర్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎడి బాబు, గుడి శేఖర్ రెడ్డి మెరుపుల మహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎనుగుల కనకయ్య జంగం అంజయ్య. తాజా మాజీ సర్పంచులు కోరేపు నరేష్ వంగపల్లి సత్యనారాయణరెడ్డి, తాజామాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ, మమ్మద్ హుస్సేన్, పిట్టల రమేష్,ఎండి నజీర్. గ్రామ శాఖ అధ్యక్షులు కేశవరెడ్డి, నాయకులు మండల నరేష్,మండల శ్రీనివాస్,కొండ శంకరయ్య, దయ్యాల రాజశేఖర్, చేపూరి లచ్చయ్య, మూడం శ్రీనివాస్, దిలీప్ రెడ్డి,లక్ష్మారెడ్డి, ఎర్ర రవి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక బి వై నగర్ కొత్త బస్టాండ్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాముని వనిత మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత-నలినీకాంత్ నేతృత్వంలో మహిళలకు ఉచితంగా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ ద్వారా సమకూరిన నిధులతో సానిటరీ ప్యాడ్స్ తయారుచేసే మిషన్ కొనుగోలు చేసి, మహిళలకు ఉపాధి కల్పించడమే కాక, ఉత్పత్తయిన సానిటరీ పాడ్స్ ఉచితంగా అందజేయడం సంతోషంగా ఉందన్నారు.జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, టౌన్ అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప, జిల్లా జనరల్ సెక్రటరీ కోడం అరుణ, వైస్ ప్రెసిడెంట్ సామల రోజా, కోడం సుధా, సాగాల లత, మార్గం మంజులతో పాటు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండల సగర సంఘం అధ్యక్షుడిగా శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల సగార (ఉప్పరి) సంఘం అధ్యక్షుడిగా రేవెల్లి శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సగారా కార్యాలయం వద్ద సమావేశాన్ని గౌరవాధ్యక్షుడు సుతారి రాజేందర్, మాజీ అధ్యక్షుడు పోతుల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా సుతారి రాజేందర్ ఉపాధ్యక్షులుగా ఇందులో పోతుల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కుందారపు సారయ్య, కోశాధికారిగా చీరాల సదయ్య, కార్యదర్శులు కుందారపు సంపత్ కంజుల రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దొంకెన అఖిల్ రేవెల్లి శివ గజ్జల శ్రీకాంత్ సుతారి మల్లేష్ దొంకెల విజయ్ సలహాదారులుగా ఆసం శంకరయ్య తాడిశెట్టి ఓదెలు లను ఏకగ్రీవంగా నియమించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంజుల శ్రీనివాస్, సుతారి రవి, సుతారి సదకర్, సుతారి రమేష్ సగర కులం సంఘం ఆధ్వర్యంలో రెవెల్లి రాజయ్య, దొనికెనా మల్లేష్, రెవెల్లి రమేష్, గాండ్ల రవి, గుంపుల స్వామి, ఆసం శంకర్, మిగతా కుల సభ్యుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.



సూర్య www.suryaa.com



# నానో యూరియా పై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్:**
హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల రైతు వేదికలో బుధవారం రైతులకు డీలర్లకు నానో యూరియా వాడకంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, రైతులకు పెట్టుబడి ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా వ్యవసాయ శాఖ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ ఇఫ్కో సహకారంతో నానో ఎరువుల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సాంప్రదాయ యూరియా, డిఏపి వాడకం వల్ల నేల, నీరు కలుషితం అవుతాయని, పెట్టుబడి ఖర్చులు పెరుగుతాయని అన్నారు. నానో యూరియా, నానో డిఏపి వంటి ద్రవ రూప ఎరువులు వాడటం ద్వారా తక్కువ పరిమాణంలోనే అధిక




దిగుబడి సాధించవచ్చని అన్నారు. నానో ఎరువుల వినియోగ సామర్థ్యం 80 శాతం వరకు ఉంటుందని, వీటిని పంటకాలంలో ఒకసారి పిచికారి చేసుకుంటే సరిపోతుందని రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు నానో ఎరువులపై అవగాహన కల్పించనున్నారని అన్నారు. ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ నానో ఎరువుల వల్ల పంట దిగుబడి పెంపు, భూసారం పెరుగుదల, రైతులకు వ్యయ భారం తగ్గింపు వంటి అంశాలపై వివరించారు. నానో యూరియా కొనుగోలు చేసిన రైతుకు ప్రమాద బీమా కలదని వివరించారు. నానో యూరియా వాడకంపై పలువురు రైతులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. నానో ఎరువులు వ్యవసాయ రంగాన్ని ఎలా విప్లవాత్మకంగా మార్చగలవో, పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులను ఎలా ప్రోత్సహించగలవో నిపుణులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమ%శ%లో హుజూరాబాద్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ భూమిరెడ్డి, ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, పలువురు ఏవోలు సూర్యనారాయణ, శ్రీ గణేష్, వైదేహి, ఖాదర్ హుస్సేన్, ఏఈఓ నిఖిల్, డీలర్లు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు బహుమతుల ప్రదానం

**సూర్య, వీణవంక**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జాతీయ గీతాన్ని ప్రదర్శించిన 8వ తరగతి విద్యార్థినులకు ప్రధానోపా ధ్యాయులు పులి అశోక్ రెడ్డి సత్కారం చేసి బహుమతులను



ప్రదానం చేశారు. వీణవంక ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 8వ తరగతి బాలికలు సాయి శరణ్య, దీక్షిత, సంతోషిని, సాత్వి కలు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జనగణమన జాతీయ గీతాన్ని ప్రదర్శిం చారు. వారి వినూత్న ఆవిష్కరణ ఆ రోజు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ ప్రత్యేక ప్రదర్శనతో సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కూడా విద్య అందుబాటులో ఉండేలా సమగ్ర విద్యకు వీణవంక పాఠశాల ప్రాధాన్యతనిస్తోందని ఆ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పులి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి బాలికలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మీరు చూపిన వినూత్న ఆలోచన, కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఇది సమానత్వానికి, సమగ్ర విద్యకు ప్రతీక అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినులను కరతాళధ్వ నులతో అభినందించారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **యూరియా కోసం సిపిఐ నాయకుల ఆందోళన**
- **సరిపడ యూరియాను రైతులకు అందించాలని డిమాండ్**

**సూర్య, చిగురుమామిడి.**
చిగురుమామిడి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఎదుట బుధవారం రైతులకు సరిపడ యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు ఆందోళన కార్యక్రమం



చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి అలాగే రైతు సంఘం మండల ఉపా ధ్యక్షులు సీతారాంపూర్ తాజా మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి, అలాగే రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇలాకలో యూరియా కొరత ఏర్పడడం విడ్డూరమని అన్నారు. మంత్రులు రైతుల విన్నపాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులు రైతుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఒక రైతుకు ఎకరాకు రెండున్నర బస్తాలు యూరియా అవసరమైతే రెండు బస్తాల యూరియా అందించడం జరుగుతుందని చెప్పారు. మూడు నాలుగు ఎకరాల భూమి ఉన్న రైతులకు రెండు బస్తాల యూరియా ఎలా సరిపోతుందని ప్రశ్నించారు ప్రభుత్వం యూరియా కొరతను గుర్తించి తగినంత యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, సిపిఐ నాయకులు దున్నపోతుల ఐలయ్య, రాజయ్య, రైతులు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, రామడుగు.**
రామడుగు మండల కేంద్ర ంలో బుధవారం సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల కాంగ్రెస్ పార్టీ



మండలఅధ్యక్షులు జవ్వాజి హరీష్ చేతుల మీదుగా 84 కుటుంబాలకు 2,540,500 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలి పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ సర్పంచ్ కొల రమేష్ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతిరాజుమల్లయ్య,బాల గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ కృష్ణయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ చంద్రారెడ్డి,నరేందర్ రెడ్డి డైరెక్టర్ స్వామిరామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ కనకయ్య అంజయ్య రాజేశంమల్లేశం బాపురాజు మధు రామ్ రెడ్డి మనీష్ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్:**
కోర్టు కేసులు పరిష్కరి ంచి వెంటనే ఉపాధ్యా యుల పదోన్నతి షెడ్యూల్ ను విడుదల చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతి రావు అన్నారు. బుధవారం హుజు




రాబాద్ మండలంలోని చెల్పూర్, బోర్న పల్లి, సింగాపూర్, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డి పేట, రాంపూర్, తదితర గ్రా మాలలో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధిం చిన కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 10,000 పిఎస్ హెచ్ఎం పోస్టుల ను డిఈడి, బిఈడి ఎస్జీటీలచే భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని అమలు చేయా లని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపా ధ్యాయు లకు 010 పద్దు కింద జీతాలు ప్రతి నెల మొదటి తారీఖున చెల్లి ంచాలని, కేజీబివి లలో పని చేస్తున్న సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు చెల్లిం చాలని, అదే విధంగా వారికి మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెటల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ పవన్ కుమార్, లక్కాకుల రాం ప్రసాద్, చెల్కోజు అరుణ్ కుమార్, పైడాకుల సదయ్య, తోడేంగ సంపత్ కుమార్, బి. తిరుమ ల, జి. సమ్మిరెడ్డి, వి. శ్రీనివాస్, పృథ్వీరాజ్ సింగ్, వెంకటేష్, ఎస్. రాజేం దర్, ఎం. శ్రీదేవి, యు. సంపత్ రాజ్, మారుతి ప్రసాద్, దయాకర్, కే. వెంకటేశ్వర్లు, ప్రశాంత్, వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ వాసి

**సూర్య, కరీంనగర్**
స్థానిక నగరంలోని సప్తగిరి కాలనీకి చెందిన మంచికట్ల జనార్దన్-భాగ్యలక్ష్మి కుమారుడు మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగం లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు.



హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ యం.కుమార్, ఇస్రో చైర్మన్ నారాయణన్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ పట్టా ను పొందారు. శ్రీకాంత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.స య్యద్ షబ్బీర్ అహ్మద్ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలోని క్లౌడ్ సెక్యూరిటీ అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందు కున్న శ్రీకాంత్ ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి,కుటుంబ సభ్యులు సునీత, సహస్ర , ధృవికలు, బంధుమిత్రులు అభినందించారు.

## కొత్త పల్లి లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**సూర్య, కొత్తపల్లి**



ప్రపంచ ఫోటో వీడియో గ్రాఫి దినోత్సవం కొత్తపల్లి(హ) మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు దూస వెంకటే శ్వర్లు వారి అధ్వర్యంలో ఘనంగా కేకు కట్ చేయడం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఉపాధ్యక్షులు బొల్లారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోశాధికారి చిప్ప చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజమౌళి మరియు అసోసియేషన్ సభ్యులు పాటి కిషన్, గుండేటి సుదాకర్ నిర్మల, దూస రాజమౌళి,పెంటి సుదాకర్, గాలిపెల్లి అజయ్, బొద్దుల ప్రదీప్, నెల్లె రమేష్ పాల్గొన్నారు.

## పాము కాటుకు - రైతు మృతి

**సూర్య, చిగురుమామిడి**
చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన మెదబోయిన రమేష్ (40), ముదిరాజు కులానికి చెందినవారు, బుధవారం ఉదయం ఎప్పటి లాగే పొలం వద్ద వ్యవసాయ పనుల నిమిత్తం కూరగాయలు కొస్తున్న క్రమములో పాము కాటు వేయడముతో, రమేష్ ఇంటికి తిరిగి వచ్చి, వెంటనే కుటుంబసభ్యులు ఆయనను హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పాముకాటు విషం అధికం కావడంతో చికిత్స పొందుతూ రమేష్ మరణించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న చిగురుమామిడి పోలీసు స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిందని ఎస్ ఐ సాయి కృష్ణ తెలిపారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు , రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య, కొత్తపల్లి**
పెండింగ్ లో ఉన్న . స్కాలర్ షిప్ లు ,రీ ఎంబర్స్ మెంట్ విడుదల చేయాలని సామాజిక సేవకులు,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల లో త్వరిత గతిన స్కాలర్ షిప్ లు ,రీ ఎంబర్స్ మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంతవరకు అమలు చేసిన పరిస్థితి లేదని కావున తక్షణమే విడుదల చేయాలని కోరారు. విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలు విద్యార్థులకు టీసీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆయన వెంట వంశీ గణేష్ తదితరులు ఉన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, మంథని**

మంగళవారం సుందిళ్ల బ్యారేజ్ వద్ద మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చేసిన ఆరోపణలను మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ లు మాట్లాడుతూ, బ్యారేజీ నుండి నీళ్లను వృధాగా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండు కుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులుతున్నారని, ఇది కూడా తెలవకుంటే పుట్ట మధు



అజ్ఞానానికే వదిలేస్తున్నా మని అన్నారు. రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సి.బి.ఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్ట మధు అని ఇయ్యాల నాయకులు అన్నారు చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని, సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు అవుతుందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ ద్వారా నష్టపోయారే తప్ప, ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని, గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలలో వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దింపి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించారని,ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వారన్నారు.ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య, మంథని**



భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సేవకు తనను తాను అంకితం చేసుకున్న మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 1984 నుంచి 1989 వరకు రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానమంత్రిగా పనిచేశారని అన్నారు. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారన్నారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత రాజీవ్ గాంధీ కే చెందుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడని, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగు పరచడానికి కృషి చేశారని అన్నారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారని, రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లాఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు బూడిద శంకర్, ఎరుకల ప్రవీణ్, కాసిపేట బాపు, భీముని వెంకటస్వామి, పెరవేన లింగయ్య, రావు రాజశేఖర్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మంథని రాకేష్,సుమన్, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సెప్టెంబర్ 10,11 తేదీల్లో మైన్స్ రెస్క్యూ పోటీలు

### -ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### -సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సెప్టెంబర్ 10,11 తేదీల్లో నిర్వహించే మైన్స్ రెస్క్యూ పోటీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. 8వ కాలనీ లోని రెస్క్యూ స్టేషన్ లో నిర్వహించనున్న 54 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణ పై కాన్ఫరెన్స్ హాల్ నందు జనరల్ మేనేజర్ రక్షణ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ ఏరియా ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఏపిఏ జీఎం కొలిపాక నాగేశ్వర రావు, రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం సుంకరి మధుసూదన్ పాల్గొని మైన్స్ రెస్క్యూ పోటీల ఏర్పాట్ల పై వర్క్ అలకేషన్ ను తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా 8 టీములు పాల్గొంటాయని, ఆర్జీ–1 ఒక టీం, ఆర్జీ–2,3, ఎఎల్పీ కలిసి ఒక టీం, శ్రీరాంపూర్ ఒక టీమ్, బెల్లంపల్లి, మందమర్రి ఒక టీమ్, భూపాలపల్లి ఒక టీం, కొత్తగూడెం, ఎల్లందు మరియు మణుగూరు ఒక టీంగా పాల్గొంటాయని, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన 2 మహిళా టీమ్లు ఇందు లో పాల్గొననున్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి 2 పురుషుల టీమ్ లు మరియు ఒక మహిళా టీం ను నవంబర్ లో నాగ్ పూర్ లో జరుగు జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశములో ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఓసీపీ ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం నిమ్ హాస్పిటల్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, పర్చేజ్ ఎస్ఇ పందిరినాథ్, డివైపిఎం వేణుగోపాల్, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఐటీ మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, తదితరులు పాల్గొన్నారు.



## 10 వాటర్ ట్యాంక్ లలోకి నీటిని ఎక్కించడానికి రూ.2.30 కోట్ల నిధులు

### -పెద్దపల్లి ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో పలు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ లలోకి నీటిని ఎక్కించడానికి రూ.2.30 కోట్ల నిధులతో పనులు కొనసాగుతున్నాయని పెద్దపల్లి ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ గంగాధర శ్రీనివాస్ తెలిపారు. రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న పనులను బుధవారం ఆయన పరిశీలించారు. రామగిరి మండలం లో 2000–21 లో రత్నాపూర్, నాగేపల్లి, బేగంపేట, సుందిళ్ల, ముస్త్యాల, వెంకట్రావుపల్లె, చందనాపూర్ లో ఒక్కొక్కటి చొప్పున, కలవచర్ల లలో మూడు వాటర్ ట్యాంక్ లను నిర్మించారు. వీటికి నీరు ఎక్కించడానికి నిధులు లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేశామని, నీటి ఎద్దడి తీర్చుతామని ఆయన తెలిపారు. ఈ వెంట మంథని డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, సెక్రటరీ గంగుల సంతోష్, పాల్గొన్నారు.

## జిల్లా వాసికి ఓయూ డాక్టరేటు ప్రదానం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



మెషిన్ లెర్నింగ్ ఆధారిత నెట్వర్క్ ఇన్ట్రూషన్ డిటెక్షన్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన సహాయక ప్రొఫెసరు అక్కెపల్లి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేటు డిగ్రీని తెలంగాణా గవర్నరు చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీనివాస్ ప్రస్తుతం విశాఖపట్టణం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసరుగా శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నారు. ఏ నావెల్ ఫ్రేం వర్క్ ఆఫ్ అనోమలి బేసుడ్ నెట్ వర్క్ ఇంట్రుషన్ డిటెక్షన్ బై యూసింగ్ ఫీచర్ ఇంటిగ్రేషన్ విత్ డీప్ లర్నింగ్ టెక్నిక్ రంగంలో చేసిన పరిశోధనలు ఆయన అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి. ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, డాక్టర్ పివి సుధ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధ్యయన ఫలితాలు భవిష్యత్తులో సైబర్ భద్రత రంగానికి కీలకంగా మారనున్నాయి అని వారు తెలిపారు.

## రాయితీపై వ్యవసాయ శాఖ పనిముట్లు

### - మండల వ్యవసాయ అధికారి నాగార్జున.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని సన్న కారు చిన్న కారు రైతులకు ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయాధికారి నాగార్జున తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మహిళ రైతులు, చిన్న సన్నకారు రైతుల కు (50% సబ్సిడీ)/ఇతర రైతులందరికి(40% సబ్సిడీ)తో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా సబ్మిషన్ ఆఫ్ అగ్రికల్చర్ మెకనైజేషన్ ఎస్ ఎం ఏ ఎం (2025–26)పథకం ద్వారా రాయితీపై క్రింది పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు.అందులో బ్యాటరీ /ఫూట్/మానువల్ స్ప్రేయర్స్ - 208,పవర్ స్ప్రేయర్స్ - 36, రోటోవేటర్స్ -10,కల్టివేటర్/డిస్క్ హారో),ఎంబి ఫ్లౌ, కెడ్జీవ్స్-10,పవర్ వీడర్ 2,సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్ -02,బ్రష్ కట్టర్ (గడ్డి కోసే మిషన్)-03,సెల్ఫ్ ఆపరేటెడ్ పవర్ టిల్లర్స్-02, స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు చుట్టే యంత్రం)-01, సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయన్నారు. సబ్సిడీలో పనిముట్లు కావలసిన రైతులు జతపరచవలసిన పత్రాలుదరఖాస్తు పత్రము,భూమి పాసుబుక్, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రం,రైతు పాస్ ఫోటోలు-3,భూమి కొత్త వన్ బి లు అందజేయాలన్నారు.కావున ఆసక్తిగల రైతులు మీ క్లస్టర్ రైతు వేదిక లో ఏఈఓ కు అప్లికేషన్ ఇచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునే రైతు కు కనీసం ఎకరా పట్టా ఉండాలని, దరఖాస్తు ఈనెల 23 వరకు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున సూచించారు.

## కునారం గ్రామ వాసికి "డాక్టరేట్".

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన నగునూరి రాజేందర్ ను గౌరవ డాక్టరేటు వరించింది. ఈ మేరకు మంగళవారం హుస్నాబాద్ యా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాజేందర్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుమీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. కంప్యూటర్ సైన్స్. ఇంజనీరింగ్ విభాగంలో "యెన్ ఎఫిక్టివ్ అడాప్టివ్ గ్రాన్యులర్ స్టాటిస్టికల్ మెథడ్ అండ్ సెమాంటిక్ లీనియర్ ఆల్జీబ్రాయిక్ బేస్డ్ డైమెన్షియాలిటి రిడక్షన్ మెథడ్ ఫర్ హై డైమెన్షనల్ డేటా ఇమేజ్ అండ్ టెక్స్ట్ డేటా" అనే అంశంపై పరిశోధన చేయడంతో డాక్టరేట్ లభించింది. ఈపరిశోధనకు గాను హైదరాబాద్ సిబిఐటి లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎం వేణుగోపాలచారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశాడు. ఈపరిశోధనతో శాటిలైట్ ఇమేజెస్ వర్గీకరణ వార్తల డేటా వర్గీకరణ సాధ్యమవుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ తండ్రి అకాల మరణంతో తల్లి రాజేశ్వరి పెంచి పోషించింది. పదవ తరగతి వరకు కూనారంలో చదివి ఇంటర్, బిటెక్ హనుమకొండలో పూర్తి చేశాడు. అనంతరం కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. గురువుల ప్రోత్సాహం తల్లి కష్టార్జితం తనను పరిశోధనకు కారణమయ్యారని రాజేందర్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా కునారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా లో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సీట్లు పంచిపెట్టారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు భారతదేశ పౌరులందరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఎండి మునీర్,సబ్బని రాజమల్లు, బంగారు రమేష్, మాదాసి సతీష్, అల్లం దేవేందర్, జిన్నా రామచంద్రారెడ్డి, అరెల్లి రమేష్, రానవేన శ్రీనివాస్, రానవేన రవీందర్, ఎల్లేష్, సమ్మయ్య ,అశోక్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, వీణవంక:**



వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తానాజీ వాకడే సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె కళాశాలకు సివిల్ మరమ్మతులు, విద్యుద్దీకరణకు 5 లక్షల 30 వేలు మంజూరైనందున, అట్టి పనులను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ కు ఆమె పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, ఎంపిఓ సురేందర్, కళాశాల అధ్యాపకులు, అధ్యాకులు ఉన్నారు.

# గణేష్ మండపాలకి ఆన్లైన్ నమోదు తప్పనిసరి

**- ఎస్ ఐ పి. నరేష్ రెడ్డి**

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి మండలంలోని గ్రామలలోగణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత, బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత, బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు, ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాద్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్ననేరుగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ ఐ తెలిపారు.

## ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం రోజున జిల్లా బిల్డింగ్,అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి రాజమల్లు అధ్యక్షతన అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక,మొరం,మట్టి కొరత తీవ్రంగా ఉన్నదని, భావన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం అప్పజెప్పడం ద్వారా భావన,ఇతర నిర్మాణ రంగాలలో పని చేస్తున్న కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇట్టి సమస్యలపై ఈనెల 25న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.అన్ని విభాగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాపెల్లి రమేష్,కోల శ్రీనివాస్, ఈసంపెల్లి రాజయ్య,గుంటుక నరేందర్, సావన పెల్లి ప్రభాకర్,భూక్య వెంకట్,దేవయ్య, శంకర్,చంద్రయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**- విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన కచ్చకాయల మహేష్**

**సూర్య కోనరావుపేట**



విద్యార్థులు క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కచ్చకాయల మహేష్ అన్నారు.కోనరావుపేట మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులను సామాజిక సేవకర్త,పాఠశాల పూర్వ విద్యార్థి కచ్చకాయల మహేష్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ...గతంలో కూడా స్కూల్ డ్రెస్సులు (రూ.30 వేల విలువ), క్రీడా బహుమతులు (రూ.20 వేల విలువ) అందజేయడం జరిగిందని తెలిపారు.గతంలో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే అవకాశం లేవని, నేటి విద్యార్థులు క్రీడాల్లో చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు మహేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పి.ఈ.టి. సంతోష్, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ విజయ్, భీం ఆర్మీ మాజీ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, ప్రతినిధి వంగాల భూమేష్, తెలంగాణ పవర్ యూత్ అధ్యక్షులు సింగం నరేందర్, కాదాసు నర్సయ్య, ఎర్రవెల్లి మహేందర్, బొడ్డు మధు, దొబ్బల నరేష్, కచ్చకాయల పరుశురాములు, రామోజి సాయి, ఎగదండి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవే శానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హైద రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు.

## ప్రకృతి అందాలతో గ్రామ వాసులకు ఆహ్లాదం

**సూర్య, వీణవంక**



బుధవారం సాయంత్రం వీణవంక మండల కేంద్రం నర్సింగాపూర్ గ్రామంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సూర్యస్తమయ సమయంలో ఇంద్ర ధనస్సు ఏర్పడింది. అలాగే శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రకృతి అందాలతో గ్రామవాసులను కనువిందు చేసింది. కాగా ఋతుపవనాల వల్ల తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. అలా వీణవంక మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంద్ర ధనస్సు ఏర్పడింది. దీంతో చాలా మంది జనాలు ఈ అద్భుత దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లలో బంధించారు. అనంతరం సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వైరల్ చేశారు.



## మిస్సింగ్ కేసు హత్యగా వెలుగులోకి

**- ఆభరణాలు దోచుకొని శవాన్ని చెత్త కుప్పలో పడేసిన సంఘటన**

**సూర్య గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగాధర పోలీస్‌స్టేషన్ పరిధిలో పేగుడ మల్లవ్వ మిస్సింగ్ కేసు, విచారణలో హత్య కేసుగా మారింది. ఎస్సై వంశీ కృష్ణ వివరాల ప్రకారం గంగాధర గ్రామానికి చెందిన పేగుడ మల్లవ్వ కనపడటం లేదని ఆమె బంధువు ఈరవేణి రాయమల్లు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు లో భాగంగా మల్లవ్వను నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన గంగరాజు (30), దేవునూరి సతీష్ (30), దేవునూరి శ్రావణ్ (26), సహచరులు కిడ్నాప్ చేసి, గంబిరావుపేట శివారులోని పేదమ్మ స్టేజి వద్ద అడవిలో హత్య చేసి, ఆమె ఆభరణాలు దోచుకొని, శవాన్ని చెత్త కుప్పలో పడవేసినట్లు బయటపడినట్లు తెలిపారు. కరీంనగర్ గ్రామీణ ఏ సిపి విజయ్ కుమార్ చేపట్టిన ఆపరేషన్ లో భాగంగా నిందితులు దేవునూరి సతీష్ దేవునూరి శ్రావణ్ ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ప్రధాన నిందితుడు గంగరాజు,మరికొందరు సహచరులు ఇంకా పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడు దేవునూరి శ్రావణ్ పై గతంలో కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజా కేసు కొట్లాట కేసులు నమోదు అయినట్లు విచారణలో తెలిసిందన్నారు. నిందితుల నుండి రెండు సెల్ ఫోన్లు స్విఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను చొప్పదండి సీఐ ఏ. ప్రదీప్ కుమార్ గంగాధర ఎస్ఐ బి.వంశీ కృష్ణ ఇతర పోలీస్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల మండల కేంద్రంలోని ఇందిరా చౌక్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

## రోడ్డును మూసివేస్తున్న తుమ్మలు

**- మురుగు నీటితో దుర్వాసన**





సెంటినరీ కాలనీ జోన్-1 నుంచి రాంనగర్ మధ్య ఉన్న సిమెంట్ రోడ్డుకు ఇరువైపుల భారీగా తుమ్మలు పెరిగాయి. స్టేడియం ప్రక్కన గోడను అనుకోని మురుగు నీరు చేరడంతో భారీగా దుర్వాసన వెదజల్లుతోంది. జరా....గ్రామ పంచాయతీ అధికారులు ఇటువైపు ఒక్కసారి చూడాలని స్థానికులు కోరుతున్నారు.

**పివీరావు,**
**సూర్య, సెంటినరీ కాలనీ**

## 8వ రోజు పి.ఆర్.పి చెల్లింపు పై అధికారుల నిరసన బాట

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 8వ రోజు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-అధికారుల సంఘం (సిఎంఓఏఐ) నాయకులు, సభ్యులు నిరసనలు వెల్లడించారు. సంస్థ వ్యాప్తంగా అధికారులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనలు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్, రాజగోపాల్, దీటి చంద్రమౌళి, చిలుక శ్రీనివాస్, మత్సగిరి నరేందర్, చిట్టా వెంకటరమణ శర్మ, మల్లేష్, బి.నరేష్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జిఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సివిల్ డీజిఎం ధనుంజయ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, ఐటీ మేనేజర్ అశ్విని, ఆర్జీ-1 డివిజన్ లో క్వాలిటీ జీఎం డి.బైద్య, అధికారులు చిలుక శ్రీనివాస్, ముప్పిడి రవీందర్ రెడ్డి, గుర్రం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**సూర్య మంథని**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం పోస్ట్ కార్డులు పంపించారు. అలాగే మందకృష్ణ మాదిగను కలిసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్టు కార్డుల ఉద్యమాన్ని మంథనిలో ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల స్థలం, ఝార?ంట్లో అమలు చేసిన విధంగా పింఛన్, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు, రైలు ప్రయాణం హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. రాష్ట్రం లోని 33 జిల్లాల ఉద్యమకారులంతా ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి లలిత ఠాగూర్, చందుపట్ల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ బోర్ రిపేర్ చేయించండి

**- అధికారులకు ప్రజల మొర**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణం 34వ వార్డు లోని మున్సిపల్ పవర్ బోర్ మోటార్‌ను రిపేర్ చేయిం చాలని వార్డ్ ప్రజలు అధికా రులకు మొరపెట్టుకుంటున్నారు. అధిక సంఖ్యలో కార్మికులు నివాసం ఉండే 34వ వార్డులో ప్రజలకు నీరంధించే మున్సిపల్ బోర్ మోటార్ 40 రోజుల క్రితం చెడిపోయిందని మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ తెలిపారు.బోర్ మోటార్ను రిపేరు చేయించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారు స్పందించడం లేదని ఆయన వాపోయారు.ప్రజల రోజువారి అవసరాలు తీర్చే బోర్ మోటార్ చెడిపోవడంతో వార్డు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి బోర్ మోటార్‌ను వెంటనే రిపేరు చేయించాలని మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్‌తో పాటు వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# అసలైన ఓట్ చోర్ కాంగ్రెస్ పార్టీయే

## - అబద్ధాలు ఆడడంలో కాంగ్రెస్‌కు ఆస్కార్ అవార్డు
## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**సూర్య జగిత్యాల**

ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు ప్రమాదంలో ఉన్నారని రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేస్తుందని అన్నారు. హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేసి ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం మాత్రమే అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చడానికి ఓటు చోరీ అంటూ రోడ్లపై తిరుగుతిన్నారని పేర్కొన్నారు. స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీ కి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు. 1947 సంవత్సరంలో మొదటి సారిగా ప్రధానమంత్రి ఎన్నికకు రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకు గాను 12ఓట్లు సాధించిన సర్దార్ పటేల్ ప్రధాన మంత్రి కాకుండా ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ ప్రధాన మంత్రి అయి ఓటు చోరీకి పాల్పడ్డారని అన్నారు. తర్వాత అడ్డదారిలో గెలిచిన ఇందిరాగాంధీ నియామకం చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇస్తే తీర్పును కాలరాసి అత్యవసర పరిస్థితి ప్రకటించి ఓటు చోరీకి పాల్పడ్డారని అన్నారు. 1968లో సోనియా వివాహం జరిగితే 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదని కాని 1983లో జరిగిన ఎన్నికల్లో సోనియా ఓటు వేసి ఓటు చోరీకి పాల్పడిందని పీవీ నరసింహ రావు ప్రధాన మంత్రి అయ్యక జరిగిన బల ప్రదర్శనలో పార్లమెంటు సాక్షిగా ఎంపీలను కొనుగోలు చేసి డబ్బుల సూటుకేసులు మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసి ఓటు చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 100 నియోజకవర్గాల్లో ఓటు చోరీ జరిగింది అని చేస్తున్న ప్రచారం అది నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 99 నియోజకవర్గాలతో పాటు హైద్రాబాద్ నుండి గెలిచిన అసదుద్దీన్ నియోజవర్గాల్లో ఓటు చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ ఒప్పుకోవాలని అన్నారు. బిజెపి ఓటు చోరీకి పాల్పడేది అయితే వాజపేయి ఒక్క ఓటు తేడాతో ప్రధాన మంత్రి పీఠాన్ని వదులుకునే వారు కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మసత్రంగా మార్చి పాకిస్థాన్,ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నిజంగా గాంధేయవాదానికి కట్టుబడి ఉంటే భారత ఎన్నికల సంఘం చేపట్టిన బోగస్ ఓటర్ల ఏరివేతకు సహకరించాలని స్వచ్ఛ భారత్ లో భాగంగానే బోగస్ ఓటర్ల తొలగింపు కార్యక్రమం ఎన్నికల సంఘం చేపట్టిందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్,మాజీ బిజెవైఎం మండల అధ్యక్షుడు లక్కాకుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల ఎల్ వో సి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన వ్యక్తికి వైద్య చికిత్సలకు అవసరమైన మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందించారు. జగిత్యాల పట్టణ 44వ వార్డుకు చెందిన మహమ్మద్ లియాఖత్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా స్థానిక యూత్ నాయకులు ఫారూఖ్ లియాఖత్ ఆరోగ్య,ఆర్థిక పరిస్థితి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3 లక్షల రూపాయల ఎల్ఓసిని లియాకత్ కుటుంబ సభ్యులకు హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స నిమిత్తం 3లక్షల రూపాయల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి లియాఖత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డి ఛాంపియన్ షిప్ ట్రోఫీకి భూపతి రాజ్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర కబడ్డి ఛాంపియన్స్ ట్రోఫీకి హుజురాబాద్ కు చెందిన తూర్పాటి భూపతి రాజ్ భద్రాద్రి బ్రేవ్స్ జట్టుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా సెక్రెటరి బుర్ర మల్లేష్, ఉపాధ్యక్షులు కాల్వ సునీల్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రోఫీకి ఎంపికైన భూపతి రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, గండ్ర సమ్మిరెడ్డి, రవీందర్, దామోదర్, నీరటి రమేష్, కెక్కర్ల సారయ్య, మహేష్, సతీష్ వర్మ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**



మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు బుధవారం ధర్మపురి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలోని నంది కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత ప్రధానిరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియాగాంధీ గుడి వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, గాజుల అజయ్ గౌడ్, మేక లక్ష్మణ్, నల్లపు మల్లేశం, రమేష్, హనుమంతు, వీరబత్తిని ప్రసాద్, శ్రీనివాస్, శంషుద్దీన్, భోగరాజు, నక్క అనిల్, కటుకూరి ప్రశాంత్, గంగారెడ్డి, గడి అనిల్, సాయికుమార్, సాయికుమార్, గణేష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి శ్రీకారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో భవ్యమైన రామమందిర నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. శిథిలమైన ఆంజనేయస్వామి దేవాలయంను తొలగించి ఆ స్థానంలో రామ మందిర నిర్మాణానికి శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు పూనుకున్నారు. హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి వద్ద పూజలు నిర్వహించి స్వామివారిని తాత్కాలికంగా పెట్టడం జరిగింది. దాతల సహాయ సహకారాలతో మళ్లీ నూతన శ్రీరామ మందిర నిర్మాణం జరగనుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర ప్రసాద్ ఆచార్యుల చేతుల మీదుగా ఉదయం జరిగింది. ఉదయం 6 గంటలకు పెద్ద ఎత్తున పూజా పునస్కారాలు చేసి స్వామివారిని ఆయన స్థలం నుంచి పక్కకు పెట్టడం జరిగింది. శిథిలమైన గుడి స్థానంలో నూతన గుడి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, భక్తులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగేపల్లి అజయ్, దేవనూరి చంద్రమౌళి, చెన్నోజు బ్రహ్మచారి, సంఘం శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, గుంపుల స్వామి, కిషోర్, సంతోష్, శ్యామ్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తా...

**- డాక్టర్ కృతిక**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



నిన్న వెలువడ్డ నీట్ పీజీ ఫలితాల్లో 2,45,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా కోరుట్ల పట్టణానికి చెందిన డాక్టర్ గుండేటి కృతిక నిన్న వెలువడ్డ నీట్ పీజీ ఫలితాల్లో ఆలిండియా(17909) ర్యాంక్ సాధించింది. కృతిక మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. కృతికను పట్ట ణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- పిఆర్టియు**

**సూర్య, హుజురాబాద్**




ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి మ్యాక రాములు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాల ఆవరణలో ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదిన హైదరాబాద్‌లో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మహా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు, దీనికి రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. తిరుమల, ఆసియా, రోజా రాణి, ఈశ్వర్ రెడ్డి, మాధవి, లత, అర్చన, జవహర్ అవస్తి, బి. శ్రీలత, విజయ, ఎల్. శ్రీనివాస్, స్వామి రావు, జమున రాణి, కే. శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని శారదా విద్యానికేతన్ పాఠశాలలో అత్యంత వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలో ఎంతగానో ఆకట్టుకున్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసి వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు బోగ భీమయ్య, మునీందర్, లింగమూర్తి, వి.సత్యనారాయణ, శారద విద్యానికేతన్ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో పోలీస్ మీ కోసం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ అవగాహన కార్యక్రమం చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సం దర్భంగా ఆయన ప్రజలకు సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రతా సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, పోర్టల్ తదితర అంశాలను వివ రించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్/ఓ టీ పి మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు, సందేహా స్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. పోలీసులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# దళిత బంధు లబ్ధిదారుల అక్రమ అరెస్టులు దారుణం

**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు రెండో విడత నిధుల విడుదల కోసం బుధవారం ఆందోళన చేయడానికి వచ్చిన దళిత బంధు లబ్ధిదారులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని దళిత బంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి సురేష్, మహంకాళి నరేష్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత బంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దా ధర్నా చేయాలని దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులకు పిలుపునివ్వడంతో పోలీసులు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో దళిత బంధు లబ్ధిదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో వారు మాట్లాడుతూ మే 25న అధికారులు గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు కానీ మూడు నెలలు




గడుస్తున్న కనీసం 300 మందికి కూడా నిధులు మంజూరు చేయడం లేదు అని అన్నారు. ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తూ దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం కలిపి సుమారు 44 మంది క్లస్టర్ ఆఫీసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ చేసి ఆన్ లైన్ చేశారు. దానిని ఇప్పుడు పరిగణలోకి తీసుకో కుండా మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున దళితబంధు లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి యూనిట్ వెరిఫికేషన్ ప్రక్రియ లేకుండా స్పెషల్ ఆఫీసర్లు లేకుండా కేవలం ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ ల ద్వారా డైరెక్ట్ గా ఈడి ఆఫీస్ కి వెళ్లే విధంగా కలెక్టర్ ఆదేశాలు జారి చేయాలని అన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సుమారు 5000 కుటుంబాలతో ఆందోళన కార్యక్రమలు చేయడానికి వెనకడుగు వేయమని అన్నారు. పోలీసుల అదుపులో దళితబంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, గాజుల కుమార్, ఇనుగాల బిక్షపతి, ఎల్కపల్లి ఉదయ్ కుమార్, అకినపల్లి నరేష్ లు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**సూర్య , ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారని, టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారని, శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామ కృష్ణ, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, గొడుగు మానస ,మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య, గొట్టే రాజశేఖర్, తాడెం దిలీప్, దంసాని తిరుపతి, రావుల రాజబాబు, దార నరేష్, రేణిగుంట రవీందర్, రావుల మోహన్ రెడ్డి, ఉప్పుల మల్లారెడ్డి, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, శాతాల మధు , మారేపల్లి వంశీ, జక్కు కుమార స్వామి, ఆకనపల్లి వెంకటేష్, గుండార కిరణ్, పైడిపల్లి దేవేందర్ , ఎండి అజ్గర్ పాషా, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ జయంతిని పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ సేవా కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నేషనల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా,రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావుల ఆదేశానుసారం బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామున వనిత-నలినీకాంత్ నేతృత్వంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి,పట్టణ అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప,జిల్లా జనరల్ సెక్రటరీ కోడం అరుణ,వైస్ ప్రెసిడెంట్ సామల రోజ, కోడం సుధ,సాగాల లత,మార్గం మంజుల,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## డిజిటల్ యుగంలో నైపుణ్యం తోనే ఫోటోగ్రఫికి గుర్తింపు

**సూర్య, హుజురాబాద్:**



నేటి డిజిటల్ యుగంలో ఫోటోగ్రాఫర్ నిత్య విద్యార్థిగా ఉంటూ నైపుణ్యంతోనే ఫోటోగ్రఫీకి గుర్తింపు లభిస్తుందని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని విఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఫోటోగ్రఫీ ఎంతో కష్టంగా ఉండేదని, డిజిటల్ యుగం వచ్చే సరికి అనేక మార్పులు వచ్చాయని అన్నా రు. డిజిటల్ యుగంలో ఫోటోగ్రాఫర్లు తట్టుకొని నిలబడాలంటే వారి నైపు ణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలని అన్నారు. రాష్ట్ర అసోసి యేషన్ బలంగా ఉండాలంటే మండల అసోసియేషన్ లు పట్టుకొమ్మాలని మండలం అసోసియేషన్ బలంగా ఉంటేనే రాష్ట్ర అసోసియేషన్ బలంగా ఉంటుందన్నారు. కుటుంబ ఆర్థిక భరోసాలో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ కుటుంబ భరోసా స్కీమ్ తీసుకువస్తే హుజురాబాద్ మండలం సభ్యులం దరూ చేరి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారని అన్నారు. ఒక ఫోటో గ్రాఫర్ ఎప్పుడు నిత్య విద్యార్థి అని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ లోని వివిధ మండలాల అధ్యక్షులకు, సభ్యులకు సన్మానం నిర్వహించి గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షులు తలకొక్కుల హరి ప్రసాద్, సౌత్ ఇండియా ప్రతినిధి రాజేష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ ముఖ్య సలహాదారులు కేదార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, గౌరవ అధ్యక్షులు రాజేందర్, రాజేష్, మురళి మోహన్, యాకుబ్, కుమార్, రాజేష్, రాజు, శ్రీశైలం, వెంకటయ్య, ప్రసాద్, సతీష్, రవీందర్ రెడ్డి, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఫిజికల్ డైరెక్టర్

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల రవీందర్ అనే వ్యాయామ ఉపాధ్యాయుడు రాష్ట్ర రాజధాని ఉస్మానియా యూనివర్సిటీ నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉస్మానియా యూనివర్సిటీ చాన్సలర్ జిష్ణుస్దేవ్ శర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎలైట్ కోకో ఆటగాళ్ల శారీరక పనితీరులు యంత్ర ప్రోమోటిక్ కొలత దాని సంబంధ విభాగంలో ప్రొఫెసర్ సునీల్ కుమార్ పర్యవేక్షణలో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ చేసిన పరిశోధనలకు గాను బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా పట్టా ప్రదానం చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ అనంతుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి కిషోర్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య జమ్మికుంట**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి ని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా దేశిని కోటి .సుంకరి రమేష్ .పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా దేశంలో కమ్యూనికేషన్లు ఐటీ సైన్స్ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు తగ్గించి యువతకు ప్రభుత్వ ఎంపికలో భాగస్వామ్యం కల్పించారని అన్నారు దేశం కోసం ఆలోచించే ఇందిరా గాంధీ కుటుంబం దేశం కోసమే ప్రాణత్యాగం చేశారని ప్రస్తుతం రాహుల్ గాంధీ ప్రధాని పదవి వద్దనుకొని మన్మోహన్ సింగ్ ను యూపీఏ ప్రధానమంత్రిగా నియమించినట్లు తెలిపారు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్. దిడ్డి రాము. మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు. సూర్య .కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్ ముద్దమల్ల రవి. పంజాల అనిల్ . ఎండి సలీం పాషా. పిడుగు భాగ్యలక్ష్మి . కుదాడితిరుపతి. మర్రి రామ్ రెడ్డి అశోక్ భాస్కర్ .ప్రవీణ్ .తిరుపతి. శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**- బిజెపిపై విమర్శలు చేస్తే సహించేది లేదు**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు 6 గ్యారెంటీ లతో పాటు అమలు కాని 420 హామీలిచ్చి ఇచ్చిన అమలు చేయకపోగా, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. యూరియా కోసం ప్రభుత్వం రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరే యూరియా కొరత లేదని చెబుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజీదు హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ నాయకులు కృష్ణకాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ తిరుపతి రవీందర్ నాయక్ ఫూల్య రొడ్డ రాజు నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కారు, స్కూటీ డీ...ఒకరు మృతి..

**- పెద్దమ్మ అటవీ ప్రాంతంలో ప్రమాదం**

**సూర్య గంభీరావుపేట**



కారు, స్కూటీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృత్యువాత పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో మూల మలుపు వద్ద కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డిపేటకు వైపు స్విఫ్ట్ కారు వస్తుండగా సిరిసిల్ల వైపు నుండి ఎదురుగా స్కూటీపై వస్తున్న కామారెడ్డి జిల్లా పాల్వంచ కు చెందిన కడమంచి వెంకటి (50) అతివేగంతో అజాగ్రత్తగా ఎదురుగా వస్తున్న కారు స్కూటీని ఢీకొనడంతో వెంకట్ కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య కడమంచి లీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# దేశానికి ఐటీ టెక్నాలజీని అందించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ

**సూర్య, చొప్పదండి**




అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, రాజనీతిజ్ఞుడు, అతిచిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తుపై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐటి, కమ్యూనికేషన్, విద్య , ఆర్థిక, పరిశోధన, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా పలు రంగాల్లో సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టరని అన్నారు. నాడు ఆయన వేసిన బీజాలే నేడు మహా వృక్షాలుగా మారి ఆ ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈరోజు మనం అగ్ర దేశాల సరసన నిలబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్,నెరుమట్ల మల్లేశం, తోడేటి దేవిడ్, మావురపు రాములు,గుంటి స్వరూప, చిలుముల స్వప్న, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, సత్తు శ్రీనివాస్, గడమళ్ళ గంగారం,పెద్ది రాజేందర్,కనుమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, వీణవంక**



సీడ్స్ యాజమాన్యంతో పాటు కంపెనీ పై తగిన చర్యలు తీసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సీడ్స్ మేల్, ఫిమేల్ (హైబ్రిడ్) వరి ధాన్యాన్ని సీడ్స్ కంపెనీ ఆర్గనైజర్ల ద్వారా గ్రామాలలో రైతులకు వేలాది ఎకరాల వరి సీడ్ ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పే దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75 నుంచి 85 వేల రూపాయల వరకు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినప్పటికి అనేక మందికి వేలాది ఎకరాల్లో కంపెనీ చెప్పి దిగుబడి రాలేదన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఒక ఎకరానికి 75 నుంచి 85 వేల రూపాయల వరకు ఇవ్వాల్సి ఉండగా 3 నెలలు గడిచినా ఇవ్వకుండా తిప్పుకుంటుండడం పై మండిపడ్డారు. ఆందోళన చేస్తే కనీసం రైతులతో మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. సీడ్స్ యాజమాన్యం చెప్పిన అగ్రిమెంట్ ప్రకారం వెంటనే డబ్బులు ఇవ్వాలని, లేని పక్షంలో రైతులతో కలిసి సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వైకుంఠ రథం ఏర్పాటుకు దాతల విరాళాలు

**- 10 వేల రూపాయలు అందించిన సారయ్య గౌడ్**

**- దాతలు ముందుకు వచ్చి సహకరించాలి**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వైకుంఠ రథం తో పాటు ఫ్రిడ్జ్ ఏర్పాటు కోసం దాతలు విరాళాలు అందించారు. మండల కేంద్రంలో బుధవారం మూల రమణారెడ్డి, కేతు పెల్లి కిషన్ రెడ్డి సమక్షంలో ప్రత్యేక సమావేశంలో దాతల సహకారంతో విరాళాలను సేకరిస్తున్నట్లు రమణారెడ్డి, కిషన్ రెడ్డిలు తెలిపారు. వైకుంఠ రథం ఏర్పాటు కోసం మొదటగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్ రూ 10 వేలు విరాళం అందించారని వారు తెలిపారు. సారయ్య గౌడ్ తోపాటు కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి రూ 15 వేలు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రూ 10 వేలు, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు రూ 10 వేలు, అదేవిధంగా ఎండి మునీర్, బంగారి రమేష్, పొట్యాల మొండయ్య, మాదాసి సతీష్, పులి కిషన్ రెడ్డి, మూల రమణారెడ్డి, కేతి పల్లి నర్సింహారెడ్డి, గూడెపు సాంబశివరెడ్డి, పోశాల సదానందం గౌఢ్, రావి సదానందం, గాజుల మోహన్, జినుక ఎల్లేష్, సల్పాల కుమార్ లు తలో రూ 5 వేల చొప్పున విరాళం అందించిన వారిలో ఉన్నట్లు విరాళం అందించిన ప్రతి ఒక్కరికి మూల రమణారెడ్డి, పులి కిషన్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు వైకుంఠ రథంకు తమ వంతు సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న వారు 9949633181 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని వైకుంఠ రథం ట్రస్ట్ కన్వీనర్ మూల రమణారెడ్డి తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలు ఘనంగా జువ్వాడి భవన్ లో కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ కొంతం రాజం ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయిమ్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసిం,కాంగ్రెస్ నాయకులు ముల్క ప్రసాద్, సురేష్ గౌడ్,శ్రీరాముల అమరేందర్,ఎడ్ల రమేష్, పోతుగంటి శంకర్,చిట్యాల లక్ష్మీనారాయణ,రిజ్వాన్ పాషా,ముక్కెర లింబాద్రి, ఎతిరాజం నర్సయ్య,ముంజ రాజం, రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్న కరీంనగర్ వాసి

**సూర్య కరీంనగర్**

స్థానిక నగరంలోని సప్తగిరి కాలనీకి చెందిన మంచికట్ల జనార్ధన్–భాగ్యలక్ష్మి కుమా రుడు మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగం లో ఉస్మానియా విశ్వవిద్యా లయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ యం.కుమార్, ఇస్రో చైర్మన్ నారాయణన్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ పట్టా ను పొందారు. శ్రీకాంత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.స య్యద్ షబ్బీర్ అహ్మద్ పర్యవేక్షణలో కంప్యుటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలోని క్లౌడ్ సెక్యూరిటీ అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందు కున్న శ్రీకాంత్ ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి,కుటుంబ సభ్యులు సునీత, సహస్ర , ధృవికలు, బంధుమిత్రులు అభినందించారు.

## రాజీవ్ జయంతిని పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ సేవా కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నేషనల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు అల్కా లంబా,రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావుల ఆదేశానుసారం బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత–నలినీకాంత్ నేతృత్వంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.

## బాలికలకు బహుమతుల ప్రదానం

**సూర్య, వీణవంక**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జాతీయ గీతాన్ని ప్రదర్శించిన 8వ తరగతి విద్యార్థినులకు ప్రధానోపా ధ్యాయులు పులి అశోక్ రెడ్డి సత్కారం చేసి బహుమతులను ప్రధానం చేశారు. వీణవంక ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 8వ తరగతి బాలికలు సాయి శరణ్య, దీక్షిత, సంతోషిని, సాత్వి కలు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జనగణమన జాతీయ గీతాన్ని ప్రదర్శిం చారు. వారి వినూత్న ఆవిష్కరణ ఆ రోజు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ ప్రత్యేక ప్రదర్శనతో సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కూడా విద్య అందుబాటులో ఉండేలా సమగ్ర విద్యకు వీణవంక పాఠశాల ప్రాధాన్యతనిస్తోందని ఆ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పులి అశోక్ రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి బాలికలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మీరు చూపిన వినూత్న ఆలోచన, కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఇది సమానత్వానికి, సమగ్ర విద్యకు ప్రతీక అని ప్రశంసి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినులను కరతాళధ్వ నులతో అభినందించారు.

## కొత్త పల్లి లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**సూర్య కొత్తపల్లి**

ప్రపంచ ఫోటో వీడియో గ్రాఫి దినోత్సవం కొత్తపల్లి(హ) మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు దూస వెంకటే శ్వర్లు వారి అద్వర్యంలో ఘనంగా కేకు కట్ చేయడం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఉపాధ్యక్షులు బొల్లారం శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి రాపర్తి రాజు కోశాదికారి చిప్ప చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజమౌళి మరియు అసోసియేషన్ సభ్యులు పాటి కిషన్, గుండేటి సుదాకర్ నిర్మల, దూస రాజమౌళి,పెంటి సుదాకర్, గాలిపెల్లి అజయ్, బొద్దుల ప్రదీప్, నెల్లె రమేష్ పాల్గొన్నారు.

## పాము కాటుకు - రైతు మృతి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామా నికి చెందిన మెదబోయిన రమేష్ (40), ముదిరాజు కులానికి చెందినవారు, బుధవారం ఉదయం ఎప్పటి లాగే పొలం వద్ద వ్యవసాయ పనుల నిమిత్తం కూరగాయలు కొస్తున్న క్రమములో పాము కాటు వేయడముతో, రమేష్ ఇంటికి తిరిగి వచ్చి, వెంటనే కుటుంబసభ్యులు ఆయనను హుస్నాబాద్ ప్రభుత్వాసు పత్రికి తరలించారు. పాముకాటు విషం అధికం కావడంతో చికిత్స పొందు తూ రమేష్ మరణించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న చిగురు మామిడి పోలీసు స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిందని ఎస్ ఐ సాయి కృష్ణ తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు , రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి

**,సూర్య కొత్తపల్లి**

పెండింగ్ లో ఉన్న . స్కాలర్ షిప్ లు ,రీ ఎంబర్స్ మెంట్ విడుదల చేయాలని సామాజిక సేవకులు,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల లో త్వరిత గతిన స్కాలర్ షిప్ లు ,రీ ఏంబర్స్ మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంతవరకు అమలు చేసిన పరిస్థితి లేదని కావున తక్షణమే విడుదల చేయాలని కోరారు. విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలు విద్యార్థులకు టీసీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆయన వెంట వంశీ గణేష్ తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఫిజికల్ డైరెక్టర్

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల రవీందర్ అనే వ్యాయామ ఉపాధ్యాయుడు రాష్ట్ర రాజధాని ఉస్మానియా యూనివర్సిటీ నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉస్మానియా యూనివర్సిటీ చాన్సలర్ జిష్ణుస్దేవ్ శర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎలైట్ కోకో ఆటగాళ్ల శారీరక పనితీరులు యంత్ర ప్రోమోటిక్ కొలత దాని సంబంధ విభాగంలో ప్రొఫెసర్ సునీల్ కుమార్ పర్యవేక్షణలో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ చేసిన పరిశోధనలకు గాను బుధవారం ఉస్మానియా యూని వర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా పట్టా ప్రదానం చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ అనంతుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి కిషోర్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.